# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక


సంచిక : 341 | సంపుటి : 2 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | బుధవారం | 29-1 -2025 | వెల : .రూ. 5.00



## విలేకరులు కావలెను

తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు
- RC ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు

-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:- 9705770909 సంప్రదించండి.

## థియేటర్లకు తెలంగాణ హైకోర్టు షాక్

- 16 ఏళ్ల లోపు పిల్లలకు టైమింగ్స్
- ఉదయం 11 తరవాత..రాత్రి 11 లోపు మాత్రమే అనుమతి

హైదరాబాద్,(నీలగిరి ఎక్స్ ప్రెస్)
పుష్ప 2' సినిమా ప్రీమియర్ సందర్భంగా సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటన అనంతరం తెలంగాణ హైకోర్టు సంచలన తీర్పును ఇచ్చిన విషయం తెలిసిందే. హైకోర్టు తీర్పును తెలంగాణ ప్రభుత్వం కూడా సీరియస్‌గా తీసుకుని ఇకపై బెనిఫిట్ షోలు, టికెట్ల ధరలు పెంచుకోవడాలు వంటి వెసులుబాటు ఉండదని

-మిగతా 2 లో




## అమెరికాలో ఇన్‌కమ్ ట్యాక్స్ ఎత్తివేత

- కొత్త ప్రతిపాదనలు సిద్దంచేస్తున్న ట్రంప్
- దిగుమతి సుంకాలతో భర్తీ చేసుకునేలా ప్లాన్

వాషింగ్టన్,
అమెరికా పౌరులకు ఆదాయపు పన్ను నుంచి విముక్తి కల్పించేలా సోమవారం ఆ దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతిపాదనలు చేశారు. ప్రజలు స్వేచ్ఛగా ఖర్చు చేసి ఆర్థిక వ్యవస్థలోకి నిధుల

-మిగతా 2 లో



## అవినీతిరహిత పాలన పేరుతో బురిడీ

- కేజ్రీవాల్ అద్దాల మేడలో నివాసం
- ఎన్నికల ప్రచారంలో విరుచుకుపడ్డ రాహుల్

న్యూఢిల్లీ,(నీలగిరి ఎక్స్ ప్రెస్)
అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తోన్న తరుణంలో దిల్లీలోని ప్రధాన పార్టీల మధ్య మాటల యుద్ధం జరుగుతోంది. అధికారంలోని ఆమ్ ఆద్మీ పార్టీపై ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయి. తాజాగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆప్ జాతీయ కన్వీనర్, మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజీవ్రాల్‌ను లక్ష్యంగా చేసుకుని తీవ్ర విమర్శలు గుప్పించారు. అవినీతిరహిత పాలన పేరుతో బురిడీ కొట్టించారని,

-మిగతా 2 లో



## ఎకో టూరిజం అభివృద్ధికి కృషి


ప్రతి ఒక్కరూ మొక్కలు నాటేలా ప్రోత్సహిస్తాం

- టెంపుల్ టూరిజం పట్ల నిర్లక్ష్యం వహించారు
- కో ఫ్రెండ్లీ ఎక్స్‌పీరియం పార్కును ప్రారంభించిన సీఎం రేవంత్‌రెడ్డి
- ఇది సినిమా షూటింగ్‌లకు అద్భుతమని చెప్పిన నటుడు చిరంజీవి




రంగారెడ్డి,(నీలగిరి ఎక్స్ ప్రెస్)
ప్రకృతి రమణీయతకు మారుపేరుగా తెలంగాణను తీర్చిదిద్దాలన్న సంకల్పంతో ఉన్నామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఏటా కోటి మొక్కలు నాటాలన్న లక్ష్యంతో ఉన్నామని అన్నారు. తెలంగాణను ప్రకృతివనంగా మార్చాల్సి ఉంది. తల్లి పేరిట విద్యార్థులు మొక్కలు నాటి సంరక్షించే విధానం తీసుకొస్తాం.

-మిగతా 2 లో



## ఢిల్లీ ఎన్నికల్లోనూ బాబు ప్రచారం

- ఫిబ్రవరి 1న తెలుగు ఏరియాల్లో పర్యటన
- బిజెపి ఆహ్వానంతో ఢిల్లీకి వెళ్లనున్న చంద్రబాబు

అమరావతి,
దేశ రాజధాని న్యూఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ప్రచారం చేయనున్నారు. బీజేపీ అభ్యర్థుల తరపున ఆయన ఈ ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు.

-మిగతా 2 లో



## హైదరాబాద్‌లో మరో రెండు ఐటీ పార్కులు

- హైటెక్ సిటీ తరహాలో ఏర్పాటు చేసే లక్ష్యం
- వందకోట్ల పెట్టుబడితో ముందుకొచ్చిన డ్యూ' సాఫ్ట్‌వేర్ కంపెనీ
- ప్రతినిధులతో చర్చించిన ఐటీశాఖ మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్,(నీలగిరి ఎక్స్ ప్రెస్)
నగర శివారుల్లో కొత్తగా రెండు ఐటీ పార్కులను ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్టు రాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్‌బాబు తెలిపారు. హైటెక్ సిటీ తరహాలోనే కొత్తగా మరో రెండు ఐటీ పార్కులను ఏర్పాటు చేయాలని నిర్ణయించామన్నారు. హైదరాబాద్ లో రూ.100కోట్ల పెట్టుబడి పెట్టేందుకు ముందుకొచ్చిన 'డ్యూ' సాఫ్ట్‌వేర్ కంపెనీ ప్రతినిధులతో సచివాలయంలో ఆయన ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఐటీ రంగంలో హైదరాబాద్ వేగంగా అభివృద్ధి చెందుతోందని, ప్రముఖ కంపెనీలు ఇక్కడ పెట్టుబడి పెట్టేందుకు

-మిగతా 2 లో

## ఇంత క్రూరంగా కూడా చంపుతారా ?



- వెంకటమాధవి హత్య కేసులో నివ్వెరపోయే నిజాలు
- గురుమూర్తిని అరెస్ట్ చేసి సీన్ రీ కన్‌స్ట్రక్షన్ చేసిన పోలీసులు
- వివరాలు వెల్లడించిన రాచకొండ సీపీ సుధీర్‌బాబు

హైదరాబాద్,(నీలగిరి ఎక్స్ ప్రెస్)
తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన మీర్‌పేట హత్య కేసులో నిందితుడు గురుమూర్తిని పోలీసులు మంగళవారం మీడియా ఎదుట ప్రవేశపెట్టారు. కేసు వివరాలను రాచకొండ

-మిగతా 2 లో

## నిజాం సర్కారును నిలదీసిన గడ్డ నల్గొండ




రైతుభరోసా పేరుతో కాంగ్రెస్ డ్రామాలు ఆడుతోంది

- జిల్లాలో వరి ఉత్పత్తిని పెంచేలా చేసిన కేసీఆర్
- రైతుబంధు ఉంటే కెసిఆర్‌ను గుర్తుంచుకుంటారన్న కుళ్లు
- ఇచ్చిన హామీలపై ప్రజలు కాంగ్రెస్‌ను నిలదీయాలి
- నల్లగొండలో ఇదో విజయోత్సవ సభలా ఉంది
- నల్లగొండ రైతు ధర్నాలో కేటీఆర్ విమర్శలు

నల్గొండ(నీలగిరి ఎక్స్ ప్రెస్)
ఆనాడు నిజాం సర్కారును నిలదీసిన గడ్డ నల్గొండ అని బిఆర్‌ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. ఈ జిల్లాకు మాజీ సీఎం కేసీఆర్ ఏం చేశారని అసెంబ్లీలో ఓ మంత్రి అడిగారన్న ఆయన.. వరి ఉత్పత్తిలో జిల్లాను నెంబర్ వన్ చేశారని చెప్పారు. ఇక్కడికి గోదావరి జలాలలను తరలించిన ఘనత కెసిఆర్‌దని అన్నారు. నల్గొండ క్లాక్‌టవర్ కూడలిలో భారాస రైతు మహా ధర్నాలో పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్

-మిగతా 2 లో

# థియేటర్లకు తెలంగాణ హైకోర్టు షాక్

(మొదటి తరువాయి)

స్పష్టంగా ప్రకటించింది. సంక్రాంతికి వచ్చిన 'గేమ్ చేంజర్' సినిమాకు టికెట్ల ధరను పెంచుకునే వెసులుబాటు కల్పించినా.. కోర్టు కలగజేసుకోవడంతో.. వెంటనే టికెట్ల ధరలను తగ్గించారు. దీంతో చిన్న సినిమాలకు ఏమోగానీ.. భారీ బ్జడెట్‌తో రూపొందే సినిమాలకు మాత్రం అంతే భారీగా ఇబ్బంది నెలకొంది. ఇదిలా ఉంటే.. తాజాగా హైకోర్టు.. ఫ్యామిలీ ఆడియన్స్‌కు, థియేటర్ సినిమాలకు మరో భారీ షాక్ ఇచ్చింది. ఇకపై థియేటర్స్‌లో పిల్లలు సినిమా చూడాలంటే నిర్దిష్ట సమయంలో మాత్రమే చూడాలనేలా తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఉదయం 11 గంటల్లోపు, రాత్రి 11 గంటల తరువాత 16 ఏళ్లలోపు పిల్లలను సినిమాలకు అనుమతించరాదని థియేటర్లకు హైకోర్టు తెలిపింది. 'గేమ్ ఛేంజర్' మూవీ టిక్కెట్ ధరల పెంపును, అదనపు షోలకు అనుమతించడాన్ని సవాల్ చేస్తూ దాఖలైన 4 పిటిషన్లపై విచారణ చేపట్టగా.. పిటిషనర్ల తరఫు న్యాయవాదులు వాదనలు వినిపిస్తూ హైకోర్టు గత ఉత్తర్వుల మేరకు బెనిఫిట్ షోకు అనుమతిస్తూ గతంలో ఇచ్చిన ఉత్తర్వులను పునః సమీక్షించి, ఇకపై బెనిఫిట్ షోలకు అనుమతించరాదని నిర్ణయం తీసుకుంటూ జనవరి 11న ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. ప్రజా ప్రయోజనాలు, ఆరోగ్యం, రక్షణలను దృష్టిలో పెట్టుకుని భవిష్యత్తులో బెనిఫిట్ షోలకు అనుమతి ఇవ్వకూడదనేలా నిర్ణయం తీసుకుందని తెలిపారు. అలాగే సినిమాటోగ్రఫీ నిబంధనల ప్రకారం ఉదయం 8.40లోపు, అర్ధరాత్రి 1.30 గంటల తర్వాత సినిమాలకు అనుమతించరాదని పేర్కొన్నారు. ముఖ్యంగా మైనర్లను అనుమతించరాదని, లేని పక్షంలో అది వారి శారీరక, మానసిక ఆరోగ్యంపై ప్రభావం చూపుతుందని వివరించారు. ప్రస్తుతం మల్టీప్లెక్స్ థియేటర్లలో చివరి షో అర్ధరాత్రి 1.30 గంటల వరకు నడుస్తుందని, ఇందులో మైనర్ల ప్రవేశానికి ఎలాంటి నియంత్రణలు లేవని కోర్టుకు తెలిపారు. అంతేకాకుండా, 'పుష్ప 2' బెనిఫిట్ షో సమయంలో జరిగిన తొక్కిసలాటలో మహిళ మృతి చెందగా, బాలుడు తీవ్రంగా గాయపడ్డాడని.. ఈ నేపథ్యంలో ప్రభుత్వం సరైన నిర్ణయం తీసుకోవాల్సి ఉందని సూచించారు. ఇప్పుడు కోర్టు ఇచ్చిన ఆదేశాలతో సెకండ్ షోలకు 16 సంవత్సరాల లోపు వారి నిషేధాన్ని అమలు చేయటం వల్ల అది కచ్చితంగా వసూళ్లపై ప్రభావం చూపుతుంది. అసలే ఓటీటీలు వచ్చి.. ప్రేక్షకులను థియేటర్లకు రానివ్వకుండా చేస్తుంటే.. ఇప్పుడీ ఆదేశాలు మరింతగా థియేటర్లపై ప్రభావం చూపే అవకాశం అయితే లేకపోలేదు.

# ఎకో టూరిజం అభివృద్ధికి కృషి

(మొదటి తరువాయి)

త్వరలో విధివిధానాలు ఖరారుచేస్తాంఅని సీఎం అన్నారు. రంగారెడ్డి జిల్లా పొద్దుటూరులో ప్రపంచస్థాయి ఎకో ఫ్రెండ్లీ ఎక్స్‌పీరియం పార్కును సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రముఖ సినీనటుడు చిరంజీవి, ప్రభుత్వ విప్ మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ప్రపంచస్థాయి ప్రమాణాలతో 150 ఎకరాల్లో ఈ పార్కును తీర్చిదిద్దారు. దీనిలో 25వేల జాతుల మొక్కలు ఉన్నాయి. 85 దేశాల నుంచి దిగుమతి చేసుకున్న అరుదైన వృక్షాలు, చెట్లు ఉన్నాయి. ఎక్స్ పీరియం పార్కులో రూ.లక్ష నుంచి రూ.3.5కోట్ల విలువ చేసే అరుదైన వృక్షాలను అందుబాటులో ఉంచారు. ఇప్పటికే పలు వృక్షాలను సినీ, రాజకీయ, వ్యాపార ప్రముఖులు కొనుగోలు చేశారు. రాందేవ్‌రావ్ ఆరున్నరేళ్ల పాటు శ్రమించి ఎక్స్ పీరియంను తీర్చిదిద్దారు. దీనిలో వివిధ ఆకృతుల్లో రాక్ గార్డెన్‌ను సిద్ధం చేశారు. 1500 మంది కూర్చునేలా యాంఫీ థియేటర్‌ను ఏర్పాటు చేశారు. రూ.150 కోట్ల విలువైన మొక్కలు, చెట్లు, వృక్షాలు కలిగిన ఏకైక పర్యాటక ప్రాంతంగా ఇది నిలిచింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఎం రేవంత్ మాట్లాడారు. 'అటవీ ప్రాంతాల సందర్శనకు మధ్యప్రదేశ్, ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి. మందిరాల దర్శనాల కోసం తమిళనాడు, ఇతర ప్రాంతాలకు వెళ్తున్నాం. అన్ని సహజ వనరులు ఉన్న తెలంగాణపై గత ప్రభుత్వాలు దృష్టి పెట్టలేదన్నారు. ఎకో టూరిజంపై ఇటీవలే అసెంబ్లీలో చర్చించాం. పర్యాటక పాలసీ తీసుకువచ్చి ఎకో టూరిజాన్ని ప్రోత్సహిస్తాం అన్నారు. ఎకో టూరిజం కింద త్వరలో వికారాబాద్‌ను అభివృద్ధి చేస్తాం. రాష్ట్రంలో మరిన్ని పర్యాటక క్షేత్రాలు రావాల్సి ఉంది. వరితో పాటు వాణిజ్య పంటల ప్రోత్సాహానికి ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోందన్నారు.. అనంతరం నటుడు చిరంజీవి మాట్లాడుతూ రాందేవ్‌ను కొనియాడారు. 'పొద్దుటూరు ప్రదేశం నాకు ముందే తెలుసు. నేను ఇల్లు కట్టుకున్నప్పుడే రాందేవ్ నాకు కొన్ని విదేశీ మొక్కలు ఇచ్చారు. మా ఇంటి వద్ద పెరిగిన మొక్కలను చూస్తే చాలా ఆహ్లాదకరంగా అనిపిస్తుంది. మన హైదరాబాద్‌లోనే ఇలాంటి మొక్కలను రాందేవ్ తీసుకురావడం అభినందనీయం. ఆయన వ్యాపారవేత్తగా కాకుండా కళాకారుడిగా కనిపించారు' అని చిరంజీవి అన్నారు. ఎక్స్‌పీరియం పార్కు హైదరాబాద్‌కు తలమానికం అవుతుందని, ఒక కళాఖండంగా మిగిలిపోతుందని చిరంజీవి అన్నారు. విదేశాలకు వెళ్లినప్పుడు ఇలాంటి మొక్కలు, కళాకృతులు చూస్తుంటాం. ఇండియాకు తీసుకెళ్తే బాగుండని అనిపించేది. ఇక్కడ హైదరాబాద్ శివారులో అవి లభిస్తున్నాయంటే, చాలా ఆనందంగా ఉంది. మా ఇంటి దగ్గర నేను రోజూ కూర్చొనే ప్రదేశంలో బయటకు కనపడకుండా ఫెన్సింగ్‌లా డిజైన్ చేయమంటే, రాందేవ్ అద్భుతంగా చేసి ఇచ్చారు. నా ఇంటి చుట్టూ చాలా చక్కని చెట్లు పెట్టుకున్నా. రాందేవ్ 'కొత్తగా మొక్కలు వచ్చాయి చూస్తారా' అని అడుగుతూ ఉంటారు. ఒకప్పుడు వాటి ధరలు వేలు, లక్షల్లో ఉండేవి. ఇప్పుడు కోట్లలో ఉంటున్నాయి. అసలే నా సంపాదన అంతంత మాత్రంగా ఉంది. కొనలేనేమో అనిపించింది. గౌరవ ముఖ్యమంత్రితో ఇక్కడకు వచ్చి, చూస్తే ఇవన్నీ కొనేయాలనిపిస్తోంది' 'ఇలాంటి వాటిని పెట్టాలంటే వ్యాపార దృక్పథం ఉంటే సరిపోదు. అందుకే రాందేవ్‌లో ఒక ఆర్టిస్ట్‌ను చూస్తా. మొక్కలపై అంత ఇష్టం లేకపోతే దాదాపు పాతికేళ్లు ప్రయోగాలు చేస్తూ, విదేశాల్లో ఉన్న అరుదైన మొక్కలను సైతం ఇక్కడకు తీసుకొచ్చి, ఇది సాధ్యమే అని నిరూపించారు. ఎక్స్‌పీరియంలోని శిలాకృతులు మన హైదరాబాద్‌కు అందం తీసుకొస్తాయి. డబ్బులు, స్థలం ఉంటే ఎవరైనా రియల్ ఎస్టేట్ చేద్దామని అనుకుంటారు. ప్రభుత్వ అనుమతి తీసుకుని, పెద్ద మల్టీస్టోర్ బిల్డింగ్ కడితే, తరాలు నిలిచిపోతుంది. కానీ, రాందేవ్ తన మదిలో ఉన్న దాన్ని వాస్తవంలోకి తీసుకొచ్చారంటే నిజంగా హ్యాట్సాఫ్. 'ఇది షూటింగ్స్‌కు ఇస్తారా రాందేవ్' అని అడిగితే, 'ఫస్ట్ మీ మూవీ షూట్ అయితే ఇస్తా' అన్నారు. ఇప్పుడు కొత్త హీరోయిన్‌ను తీసుకొచ్చి స్టెప్పులు వేయాలంటే ఈ ఎండలో ఎలా ఉంటుందో. వచ్చే శీతాకాలంలో చూద్దాం. ఈలోగా వర్షాలు పడి, మరింత పచ్చదనం పెరుగుతుంది. ఒకట్రెండు ఏళ్లలో కంటికి ఇంపుగా ఉంటుంది. ప్రభుత్వం కూడా రాందేవ్ ఆలోచనలకు సహకారం అందించి, టూరిజం అభివృద్ధికి కృషి చేస్తుందని ఆశిస్తున్నానని అన్నారు. ఎక్స్‌పీరియం హైదరాబాద్‌కు అద్భుతమైన ల్యాండ్ మార్క్ అవుతుంది. హైదరాబాద్ ఇల్లు అనుకుంటే, ఇంట్లో చక్కని పెయింటింగ్ పెట్టుకుంటే ఎలా ఉంటుందో ఈ రోజు ఎక్స్‌పీరియం అలాంటిది' అని చిరంజీవి అన్నారు.

## ఇంత క్రూరంగా కూడా చంపుతారా ?

(మొదటి తరువాయి)

సీపీ సుధీర్‌బాబు వెల్లడించారు. వెంకట మాధవి హత్య కేసు దర్యాప్తులో ఆధారాలు సేకరించేందుకు సిబ్బంది తీవ్రంగా శ్రమించాల్సి వచ్చిందన్నారు. 'ఒక మనిషిని ఇంత క్రూరంగా చంపుతారా?' అని మేం నివ్వెరపోయామన్నారు. భార్యను ఇంత దారుణంగా చంపిన గురుమూర్తిలో ఎలాంటి పశ్చాత్తాపం కనిపించడం లేదన్నారు.' క్షణికావేశంలో జరిగిన హత్య కాదు.. పథకం ప్రకారమే హత్య చేశాడు. గురుమూర్తి స్వతహాగానే క్రూరుడు' అని సీపీ వివరించారు. 'సంక్రాంతి పండగకు మాధవి, గురుమూర్తి తమ పిల్లల్ని తీసుకుని బంధువుల ఇంటికి వెళ్లారు. 15న పిల్లల్ని బంధువుల ఇంటి వద్దే వదిలేసి వెంకటమాధవి, గురుమూర్తి రాత్రి 10.41 గంటలకు ఇంటికి చేరుకున్నట్లు సీసీటీవీ ఫుటేజ్‌లో గుర్తించాం. 16న ఉదయం 8 గంటలకు ఆమెతో అకారణంగా గొడవ పెట్టుకొని ఘర్షణకు దిగాడు. మాధవి తలను గోడకేసి కొట్టి కిందపడిపోయిన తర్వాత గొంతు నులిమి హతమార్చాడు. ఇంట్లో ఉన్న కత్తితో కాళ్లు, చేతులు, శరీరం, తల నాలుగు భాగాలుగా కట్ చేశాడు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకూ మృతదేహాన్ని ముక్కలు చేసినట్టు గుర్తించాం. వాటర్ హీటర్‌తో నీళ్లు మరిగించి శరీర భాగాలను ఉడక బెట్టాడు. ఆ తర్వాత వాటిని స్టవ్‌పై పెట్టి కాల్చాడు. రోకలి బండతో ఆ భాగాలను దంచి పొడి చేశాడు. ఆ పొడిని ప్లాస్టిక్ బకెట్‌లో తీసుకెళ్లి జిల్లెలగూడ చెరువులో పోశాడు. ఇంట్లో మొత్తం ఆనవాళ్లు లేకుండా చేసిన తర్వాత బంధువుల ఇంటికి వెళ్లి పిల్లల్ని తీసుకొచ్చాడు' 'అమ్మ ఏది' అని పిల్లలు అడిగితే ఎక్కడికో వెళ్లిందని చెప్పాడు. చంపినట్లు భౌతిక ఆధారాలు లేకుంటే.. కేసు నుంచి తప్పించుకోవచ్చని భావించాడు. పిల్లలు ఉంటే సాక్ష్యం చెబుతారనే అనుమానంతో వారిని బంధువుల ఇంటి వద్దే ఉంచాడు. రెండ్రోజుల తర్వాత మాధవి తల్లిదండ్రులు అడిగితే.. పోలీస్ స్టేషన్‌కు వచ్చి మిస్సింగ్ కేసు పెట్టారు. ఈ విషయాలన్నీ మాధవి మేనమామకు గురుమూర్తి చెప్పాడు. గురుమూర్తి చాలా క్రూరమైన స్వభావం కలిగిన వ్యక్తి. ఆర్మీలో 15 ఏళ్లు పనిచేశాడు. ఒక పథకం ప్రకారమే భార్యను హత్య చేశాడు. సాంకేతిక ఆధారాలు సేకరించాం అని వివరించారు. వెంకటమాధవి హత్య కేసును లోతుగా దర్యాప్తు చేస్తున్నాం. భార్యను కిరాతకంగా చంపడంపై గురుమూర్తిలో కొంచమైనా పశ్చాత్తాపం లేదు. హత్య కేసులో నిందితుడు ఉపయోగించిన స్టవ్, కత్తి, రోలర్, రోలర్ స్టోన్, బకెట్, వాటర్ హీటర్, రూమ్ ఫ్రెషనర్, యాసిడ్ బాటిల్, డోర్ మ్యాట్, స్క్రాప్ బకెట్, సర్ఫ్ ప్యాకెట్, బ్లాక్ కలర్ షర్ట్, మృతురాలి డ్రెస్, రెండు మొబైల్ ఫోన్లు సహా మొత్తం 16 వస్తువులను సీజ్ చేశాం' అని సీపీ సుధీర్‌బాబు తెలిపారు.

## నిజాం సర్కారును నిలదీసిన గడ్డ నల్గొండ

(మొదటి తరువాయి)

సహా పలువురు ముఖ్య నేతలు ఈ ధర్నాలో పాల్గొన్నారు. తొలుత నాగార్జున కళాశాల వద్ద తెలంగాణ తల్లి విగ్రహానికి కేటీఆర్ నివాళులర్పించారు. అక్కడి నుంచి క్లాక్ టవర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ..' రైతు బంధు కింద కేసీఆర్ ప్రభుత్వం రైతులకు రూ.73 వేల కోట్లు ఇచ్చింది. నల్గొండ బిడ్డలు జీవచ్ఛవంగా మారడానికి కారణం కాంగ్రెస్ పార్టీ అని దుయ్యబట్టారు. ఆ పార్టీ అధికారంలోకి వస్తే రైతుబంధుకు రాం రాం అవుతుందని కేసీఆర్ ఎప్పుడో చెప్పారు. అధికారంలోకి వచ్చి ఏడాదైనా రైతుబంధు నిధులు ఒక్క రూపాయి కూడా ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోందని కేటీఆర్ విమర్శించారు. రాష్ట్రంలో రైతుబంధు పథకాన్ని కొనసాగిస్తే ఆయనను ఎవరూ దేకరని, ఆ పథకాన్ని తీసుకొచ్చిన కేసీఆర్ పేరే నిలబడుతదనే భయం సీఎం రేవంత్ రెడ్డి లో ఉన్నదని కేటీఆర్ ఎద్దేవా చేశారు. అందుకే రైతుబంధు ఇవ్వడంలేదని ఆరోపించారు. ఇప్పుడు స్థానిక సంస్థలు, పంచాయతీ ఎన్నికల కోసం రేవంత్ మళ్లీ రైతుభరోసా నాటకం ఆడుతున్నాడని, ఎన్నికలు అయిపోంగనే రైతుబంధు మళ్లీ బందేనని ఆయన విమర్శించారు. ఓట్ల కోసం వచ్చే కాంగ్రెస్ నేతలను జనం నిలదీయాలని పిలుపునిచ్చారు. ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి అన్ని పంటలకు క్వింటల్‌కు రూ.500 బోనస్ ఇస్తమన్నడు. మరె ఎవరికన్నా బోనస్ పైసలు పడ్డయా..? ఇప్పుడు మాట మార్చి సన్నవడ్లు పండిస్తెనే బోనస్ ఇస్తం అంటున్నరు. ఇగ వ్యవసాయ మంత్రి అయితే సన్నవడ్లకు బోనస్ ఇచ్చుడు బాగుంది, రైతు భరోసా అక్కెరే లేదని రైతులే చెప్తున్నరు అంటున్నడు. ఇప్పుడు ఎన్నికలు ఉన్నయ్ కాబట్టి రైతుభరోసా ఇస్తం అని నాటకమాడుతున్నరు. ఈ నాటకాలను మీరు గమనించాలె. ఎన్నికలు అయిపోంగనే రైతు భరోసా కూడా బంద్దైతది' అని కేటీఆర్ హెచ్చరించారు. ఇప్పుడు ఆరోగ్య శ్రీ అంటే వైఎస్ఆర్ యాదికొస్తరు. రైతుబంధు అంటే కేసీఆర్ గుర్తుకొస్తరు. అందుకే రైతుబంధు ఇస్తే కేసీఆర్‌కే పేరు వస్తదని, ఆయనను ఎవరూ దేకరని రేవంత్‌రెడ్డి భయపడుతున్నడు. రాష్ట్రంలో కేసీఆర్ ఆనవాళ్లే లేకుండా చేస్తానని రేవంత్ రెడ్డి చెప్పిన విషయాన్ని మీరు ఇక్కడ గమనించాలె అని అన్నారు. రైతుభరోసా పేరుతో రేవంత్ రెడ్డి ఇచ్చిన ఎన్నికల హామీ ప్రకారం.. ఇప్పుడు రైతులకు ఒక్కో ఎకరానికి రూ.17,500 బాకీ ఉన్నడు. కాంగ్రెసోళ్లు ఇప్పుడు మళ్లా ఓట్లు అడగడానికి వస్తరు. అప్పుడు ఈ బాకీ డబ్బులు అడుగుండ్రి. రుణమాఫీ ఏమైందని అడుగుండ్రి. ఏమైంది బోనస్ అని అడుగుండ్రి. ఆరుగ్యారంటీలు ఏమైనయని నిలదీయుండని కేటీఆర్ నల్లగొండ రైతులను కోరారు.

## అవినీతిరహిత పాలన పేరుతో బురిడీ

(మొదటి తరువాయి)

కేజ్రీవాల్ అద్దాల మేడలో నివాసం ఉంటున్నారని, ఢిల్లీ ఎన్నికల ప్రచారంలో రాహుల్ విరుచుకుపడ్డారు. రాహుల్'కేజీవ్రాల్ తనకు తోచిన విషయాన్ని మాట్లాడుతూ ఉంటారు. మొదట్లో దిల్లీలో అవినీతి రహిత రాజకీయాలు చేస్తానని చెప్పారు. దేశ రాజధానిలో మార్పులు చూపిస్తానని అన్నారు. కానీ, పేదలు కష్టాల్లో ఉన్నప్పుడు మాత్రం కనిపించకుండా పోతారు. దిల్లీలో హింస జరిగే సమయంలో మాయం అయ్యారు. ఆయనకు కొత్తలో చిన్న కారు మాత్రమే ఉండేది. కానీ, తర్వాత శీష్ మహల్‌లో (అద్దాల మేడ) నివసించారు' అంటూ దిల్లీలో ఏర్పాటు చేసిన ఎన్నికల బహిరంగ సభలో పాల్గొన్న రాహుల్ గాంధీ విరుచుకుపడ్డారు. 'అవినీతి రహిత రాజకీయాలు చేస్తానని చెప్పి.. దిల్లీలో భారీ కుంభకోణమే చేశారు. కుంభకోణానికి కేజీవ్రాల్ రూపకల్పన చేశారు. కాబట్టి వాస్తవం బయటకి వచ్చింది. ఆప్ నేత మనీశ్ సిసోదియా జైలు జీవితం గడిపారు. ప్రస్తుతం తమ పదవుల నుంచి తప్పుకున్నారు. పదవిలో ఉన్నప్పుడు ఆయన నివసించిన శీష్ మహల్‌ను మీరూ చూశారు. కేజీవ్రాల్ అత్యంత విలాసవంతమైన అద్దాల మేడలో నివాసం ఉన్నారు. ఇప్పుడు నిజాలు బయటపడ్డాయి. వారి రాజకీయాలు అందరికీ అర్థమయ్యాయి' అని అన్నారు. దిల్లీలో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ.. అధికారంలోని ఆప్‌ను గద్దె దింపేందుకు ప్రతిపక్షాలు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే కొంతకాలంగా 'సీఎం బంగ్లా' వివాదం రాజకీయ దుమారం రేపుతోంది. ఈ బంగ్లాను 'శీష్ మహల్ (అద్దాల మేడ) అంటూ భాజపా విమర్శిస్తోంది. ఈ క్రమంలోనే శీష్ మహల్ గురించి ప్రస్తావిస్తూ రాహుల్ ఆప్‌పై తీవ్ర విమర్శలు చేశారు. కాగా.. దిల్లీలో ఫిబ్రవరి 5న పోలింగ్ జరగనుండగా.. 8న ఫలితాలు వెలువడనున్నాయి.

## అమెరికాలో ఇన్‌కమ్ ట్యాక్స్ ఎత్తివేత

(మొదటి తరువాయి)

ప్రవాహాన్ని పెంచేందుకే ఈ దిశగా అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది. ప్రజలను ధనవంతులు చేసే వ్యవస్థ పునరుద్ధరణ దిశగా ఈ చర్య ఉపయోగపడుతుందని ట్రంప్ అభిప్రాయపడ్డారు. దుబాయ్‌లో పన్ను రహిత విధానం ఉంది. ప్రస్తుతం అమెరికా ప్రభుత్వానికి లభించే ఆదాయంలో ఇన్‌కమ్ ట్యాక్స్ నుంచి వచ్చే మొత్తం చెప్పుకోదగ్గ స్థాయిలోఉంది. ట్రంప్ నిర్ణయంతో ఆ మేరకు కోతపడితే.. దానిని భర్తీ చేసుకొనేందుకు దిగుమతి సుంకాలను వాడుకోవాలన్నది ప్రణాళికగా చెబుతున్నారు. 'అమెరికన్లను ధనవంతులు, మరింత శక్తిమంతులుగా చేసే వ్యవస్థలోకి మనం వెళుతున్నాం. ఇతర దేశాలను సుసంపన్నం చేసేందుకు మన వారిపై పన్నులు వేసే బదులు.. మనమే విదేశాలపై పన్నులు విధించి అమెరికన్లను సంపన్నులు చేయాలి. వీటిని వసూలు చేసేందుకు ఎక్స్‌టర్నల్ రెవెన్యూ సర్వీసును ప్రారంభించాను' అని రిపబ్లికన్ సభ్యుల సమావేశంలో వ్యాఖ్యానించారు. అమెరికా చరిత్రలోనే 1870 నుంచి 1913 మధ్య ప్రజలు అత్యధిక సంపదతో తులతూగారని ట్రంప్ పేర్కొన్నారు. నాడు సుంకాల ఆధారిత ఆర్థిక వ్యవస్థ ఉండేదని చెప్పారు. అప్పట్లో దిగుమతి సుంకాల నుంచి ప్రభుత్వానికి పెద్దమొత్తంలో ఆదాయం లభించేందన్నారు. అమెరికా తక్షణమే తన వాణిజ్య వ్యవస్థను మార్చుకోవాలన్నారు.

## ఢిల్లీ ఎన్నికల్లోనూ బాబు ప్రచారం

(మొదటి తరువాయి)

ఫిబ్రవరి 1వ తేదీన న్యూఢిల్లీలో తెలుగు వారు అత్యధికంగా నివసించే ప్రాంతాల్లో బీజేపీ అభ్యర్థులను మద్దతుగా ఆయన ఎన్నికల ప్రచారం చేయనున్నారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో పాల్గొనాలంటూ సీఎం చంద్రబాబు నాయుడును బీజేపీ అగ్రనాయకత్వం ఆహ్వానించిన సంగతి తెలిసిందే. ఫిబ్రవరి 5వ తేదీన అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జరగనుంది. ఫిబ్రవరి 8వ తేదీన అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడనున్నాయి. దీంతో దేశ రాజధాని ఓటరు ఏ పార్టీకి పట్టం కట్టాడనేది ఆ రోజు మధ్యాహ్ననానికి తెలియనుంది. మరోవైపు గతేడాది మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో సైతం సీఎం చంద్రబాబు నాయుడు, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వేర్వేరుగా ప్రచారం నిర్వహించారు. ఈ ఎన్నికల్లో మహారాష్ట్రలోని మహాయుతి కూటమి ఘన విజయం సాధించింది. దీంతో బీజేపీ సీనియర్ నేత, మాజీ సీఎం దేవేంద్ర ఫడణవీస్ మరోసారి ఆ రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. అలాగే ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో సైతం సీఎం చంద్రబాబుతో ప్రచారం నిర్వహించాలని భావించింది. ఈ నేపథ్యంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొనాలంటూ ఆయనను కోరింది. అదీకాక.. ఎన్డీయే కూటమిలో టీడీపీ, జనసేన పార్టీలు భాగస్వామ్య పార్టీలుగా ఉన్నాయి. దీంతో దేశ రాజధాని న్యూఢిల్లో తెలుగు ప్రజలు నివసిస్తున్న ప్రాంతాల్లో సీఎం చంద్రబాబు ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఇప్పటికే పలుమార్లు ఆమ్ ఆద్మీ పార్టీ వరుసగా గెలుపొందింది. దీంతో ఆ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజీవ్రాల్.. ముఖ్యమంత్రి పీఠాన్ని అధిష్టించారు. అయితే గతేడాది ఢిల్లీ మద్యం కుంభకోణం మనీ లాండరింగ్ వ్యవహారంలో ఆయనను ఈడీ అరెస్ట్ చేసింది. దీంతో ఆయనను తీహాడ్ జైలుకు తరలించారు. దాదాపు కొన్ని నెలల పాటు ఆయన జైల్లో ఉన్నారు. ఆయనకు షరతులతో కూడిన బెయిల్ కోర్టు మంజూరు చేసింది. ఝంతో బయటకు వచ్చిన కేజీవ్రాల్.. తన ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశారు.

## హైదరాబాద్‌లో మరో రెండు ఐటీ పార్కులు

(మొదటి తరువాయి)

ముందుకొస్తున్నాయని తెలిపారు. . వీటిని ఎంత విస్తీర్ణంలో ఏర్పాటు చేయాలి? నగర శివారుల్లో ఏయే ప్రాంతాలు ఇందుకు అనుకూలంగా ఉన్నాయో సంబంధిత యంత్రాంగం అధ్యయనం చేస్తోందని తెలిపారు. ఐటీ పార్కుల్లో పనిచేసే ఉద్యోగులకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేస్తామని, రవాణా సౌకర్యాలు కల్పిస్తామని చెప్పారు. ఎక్కడి నుంచైనా ఈ పార్కులకు చేరుకునేలా ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. ఈ పార్కుల్లో కొత్తగా పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చే సాఫ్ట్ వేర్ కంపెనీలకు అవకాశం కల్పిస్తామన్నారు. పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చే పరిశ్రమలకు భూకేటాయింపులపై ఇప్పటి వరకు ప్రత్యేక పాలసీ అంటూ ఏదీ లేదని, దీని వల్ల పారిశ్రామికవేత్తలు ఇబ్బంది పడుతున్నారన్నారు. అందుకే ప్రత్యేక పాలసీ రూపొందిం చాలని నిర్ణయించామని, పెట్టుబడితో పాటు కల్పించే ఉద్యోగాల సంఖ్య ఆధారంగా భూమిని కేటాయిస్తా మని శ్రీధర్ బాబు తెలిపారు. హైదరాబాద్‌లో 100 కోట్లు పెట్టుబడి పెట్టేందుకు ముందుకొచ్చిన డ్యూ సాఫ్ట్ వేర్ కంపెనీని సంతోషంగా ఆహ్వానిస్తున్నామని, ప్రభుత్వం తరఫున అన్ని రకాలుగా సహకరిస్తామన్నారు. రాబోయే అయిదేళ్లలో ఈ సంస్థ 900 మందికి ఉపాధి అవకాశాలను కల్పించనుందని పేర్కొన్నారు.

## తెలుగు పంచాంగం 29/1/2025,బుధవారం

సమయ సమాచారం:
సూర్యోదయం: ఉదయం 6:48
సూర్యాస్తమయం: సాయంత్రం 6:08
తిథి:
అమావాస్య
ప్రారంభం: జనవరి 29 ఉదయం 4:45
ముగింపు: జనవరి 30 ఉదయం 7:20
నక్షత్రం:
చిత్త
ప్రారంభం: జనవరి 28 ఉదయం 5:15
ముగింపు: జనవరి 29 ఉదయం 7:45
స్వాతి
ప్రారంభం: జనవరి 29 ఉదయం 7:45
ముగింపు: జనవరి 30 ఉదయం 10:05
శుభ సమయాలు:
అమృతకాలం: ఉదయం 9:15 నుండి 10:55 వరకు
అభిజిత్ ముహూర్తం: మధ్యాహ్నం 12:00 నుండి 12:44 వరకు
అశుభ సమయాలు:
రాహుకాలం: మధ్యాహ్నం 12:20 నుండి 1:42 వరకు
యమగండం: ఉదయం 7:27 నుండి 8:50 వరకు
దుర్ముహూర్తం:
ఉదయం 11:30 నుండి 12:15 వరకు
సాయంత్రం 3:00 నుండి 3:45 వరకు
వర్జ్యం: రాత్రి 9:00 నుండి 10:40 వరకు
పండితుల సూచన: బుధవారం బుధ గ్రహాన్ని ప్రీతిపాత్రం చేసుకోవడానికి గణపతి పూజ శ్రేయస్కరం.

# కొందుర్గు ఎంపీడీవో గారి చేతుల మీదుగా నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

**-ఆవిష్కరింప చేసిన గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు**



**కొందుర్గు, జనవరి 28(నీలగిరి ఎక్స్ ప్రెస్)** గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ ను కొందుర్గు ఎంపీడీవో చేతుల మీదుగా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసినటువంటి గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు టంగుటూరి నరసింహారెడ్డి తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్దుల జంగయ్య మాట్లాడుతూ గ్రామ పంచాయితీ వర్కర్ల కు కనీస వేతనాలు లేక ఇబ్బందులు పడుతున్న పరిస్థితులు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. చిన్న ఉమ్మెంత్యాల గ్రామంలో గ్రామ పంచాయతీ వర్కర్లకు 9500 ఇవ్వాల్సి ఉండగా 7000 మాత్రమే పంచాయతీ సెక్రటరీ ఇవ్వడం జరుగుతుంది పులుసుమామిడి గ్రామపంచాయతీ పరిధిలో ముగ్గురు కార్మికులు పనిచేస్తుంటే ఇద్దరికి మాత్రమే వేతనాలు వస్తున్నాయని ముగ్గురు పంచుకొని పనులు చేస్తున్న పరిస్థితి ఉందని, ఇలా చాలీచాలని వేతనాలతో గొడ్డు చాకిరి చేస్తున్నారు అని ఎంపీడీవో దృష్టికి తీసుకువచ్చారు. గ్రామపంచాయతీ వర్కర్స్ కు ఎవరి వేతనాలను వారికి వేస్తూనే కనీస వేతన చట్టం ప్రకారం 26000 ఇవ్వాలని వారు ఎంపీడీవో ను కోరారు. పిఎఫ్ లేదు ఇన్సూరెన్స్ లేదు ఈఎస్ఐ సౌకర్యం లేదు నెలకు ఒకసారి సబ్బులు బ్లౌజులు కూడా ఇవ్వడం లేదని ఇలా అయితే గ్రామ పంచాయతీ వర్కర్స్ ఎలా పని చేస్తారని అడిగారు. వెంటనే గ్రామపంచాయతీ వర్కర్లకు సంబంధించిన సమస్యలన్నీ పరిష్కారం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ సెక్రటరీలతో మీటింగ్ ఏర్పాటు చేసి గ్రామపంచాయతీ పరిధిలో గ్రామపంచాయతీ కార్మికులకు సంబంధించిన సమస్యలు ఏమన్నా ఉంటే చర్చించి పరిష్కరిస్తాం వేతనాలకు సంబంధించిన సమస్యలు కావచ్చు పీఎఫ్ ఈఎస్ఐ ఇన్సూరెన్స్ సంబంధించినవి కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల అధ్యక్షులు బాగళ్ల నరసింహ ఏఐటీయూసీ చౌదరిగుడా మండల గౌరవ అధ్యక్షులు జి వెంకటేష్ గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి కొందుర్గు మండల అధ్యక్షులు ఎన్ రాములు కార్యదర్శి జంగయ్య బికేఎంయు జిల్లా కోశాధికారి ఎం కృష్ణ నాయకులు యాదయ్య యాదమ్మ జంగమ్మ సత్తయ్య రాములు కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# మెమో నెంబర్ G 2/257/2019 వెంటనే రద్దు చేయాలి

**-జీపీఏ, ఏ జీపీఏ ప్లాట్లను రిజిస్ట్రేషన్ లు చేయాలి**
**-షాద్ నగర్ రియల్ ఎస్టేట్ అసోసియేషన్ అధ్యక్షులు రవీందర్ గౌడ్**
**-ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు మెమోరాండం అందజేత**





**షాద్ నగర్, జనవరి 28(నీలగిరి ఎక్స్ ప్రెస్)** గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఆదేశాల మేరకు రాష్ట్రంలో గ్రామపంచాయతీ లే అవుట్లను రిజిస్ట్రేషన్ చేయకుండా నిలుపుదల చేసిన మెమో నెంబర్ G 2/257/2019 రద్దు మరియు గ్రామపంచాయతీ వెంచర్ లలో గల జీపీఏ, ఏజీపీఏ లను రిజిస్ట్రేషన్ లు చేయాలనీ షాద్ నగర్ రియల్ ఎస్టేట్ అసోసియేషన్ అధ్యక్షులు రవీందర్ గౌడ్ (రాజు గౌడ్ ) అధ్యర్యంలో షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో మెమోరాండం అందజేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఆదేశాలమేరకు స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ వారు గ్రామపంచాయతీ లే అవుట్లను రిజిస్ట్రేషన్ లు చేయవద్దని మెమో జారీ చేశారని అన్నారు. అప్పటినుండి జీపిఎ, ఏ జీపీఏ లు రిజిస్ట్రేషన్ లు అవ్వడం లేదని తెలిపారు. తరువాత కోర్టు రిజిస్ట్రేషన్ లు చేసుకోవచ్చని ఆర్డర్ ఇచ్చిందని కొన్ని రోజులు రిజిస్ట్రేషన్ లు జరిగాయాని మళ్ళీ కోర్టు ఆర్డర్ లను బేఖాతారు చేస్తూ రిజిస్ట్రేషన్ లు చేయవద్దని ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. దీనివల్ల మధ్యతరగతి ప్రజలు, పేద ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ఒకప్పుడు రాష్ట్ర రెవిన్యూలో రిజిస్ట్రేషన్ శాఖ రెండవ స్థానం లో ఉండేదనీ ఇప్పుడు ఏ స్థానం లో ఉందో అందరికి తెలుసన్నారు. ఫరూక్ నగర్ రిజిస్ట్రేషన్ శాఖ లో సంవత్సరానికి 20 నుండి 30 వేలు రిజిస్ట్రేషన్ లు జరిగేవని ఇప్పుడు అందులో సగం కూడా జరగట్లేదని తెలిపారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఈ అంశం పై దృష్టి పెట్టి వెంటనే మెమో నెంబర్ G 2/257/2019 ను వెంటనే రద్దు చేయాలనీ అలాగే జీపీఏలు, ఏ జీపీఏ ల ప్లాట్లు రిజిస్ట్రేషన్ లు అయ్యేవిదంగా చూడాలని అన్నారు. అందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి ఈ అంశం ముఖ్యమంత్రి దృష్టి కి తీసుకెలుతానని తెలిపారు. మెమోరాండం సమర్పించిన వారిలో షాద్ నగర్ రియల్ ఎస్టేట్ అసోసియేషన్ అధ్యక్షులు రవీందర్ గౌడ్ (రాజు గౌడ్ ), ఉపాధ్యక్షులు కబీర్ అహ్మద్, జెనరల్ సెక్రటరీ మంచిరేవుల అశోక్,సతీష్, ఎం డి. అజమత్, ప్రభాకర్ చారి, దాస రమేష్, గిరిబాబు, అబ్దుల్లా, రాజశేఖర్, శానవాజ్, షఫీ, సురేష్ గుప్తా, యమహా శ్రీను, శంకర్ రాథోడ్, ఖాలీద్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

**– షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్**
**-రోడ్డు భద్రతా అవగాహన ర్యాలీ లో ఎమ్మెల్యే**




**షాద్ నగర్, జనవరి 28(నీలగిరి ఎక్స్‌ప్రెస్)** ప్రతీఒక్కరు రోడ్డు భద్రతా నియమాల పట్ల అవగాహన కలిగి ఉండాలని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ఈ రోజు స్టేడియం నుండి ఉప రవాణా శాఖ కార్యాలయం వరకు రోడ్డు భద్రతలో భాగంగా హెల్మెట్ మరియు సీట్ బెల్ట్ ల పై అవగాహన కార్యక్రమం ర్యాలీని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...ప్రతి ఒక్కరు రోడ్డు భద్రతా నియమాల పట్ల అవగాహణ కలిగి ఉండాలి. ప్రమాదాల నివారణకు ప్రజలంతా రహదారి భద్రత పాటించాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు వేగ నియంత్రణతో వాహనాలు నడిపితే రహదారి ప్రమాదాల నివారణ జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో షాద్ నగర్ ఏసీపీ రంగాస్వామి,డిప్యూటీ కమిషనర్ సదానందం, షాద్ నగర్ రవాణా శాఖ అధికారి వాసు ,పట్టణ సీఐ విజయ్ కుమార్, ట్రాఫిక్ పోలీస్ ఎసై రవీంద్ర నాయక్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్,నేతలు రఘు నాయక్ అగ్గనూర్ బస్వ%శీ%, సిద్దిక్, ఇబ్రహీం, కృష్ణ రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి, బాలరాజు గౌడ్,రవి కుమార్, తుపాకుల శేఖర్,కృష్ణ, రాయికల్ శ్రీను,సీత రాములు, ఇసాక్,నరేష్, ,కబీర్, రవి తేజ, రాజు గౌడ్,అశోక్,విజయేందర్ రెడ్డి,లక్ష్మన్, శంకర్ ,వాసు,తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీది సనాతన ధర్మానికి హిందుత్వానికి వ్యతిరేక భావజాలం

**-గంగానదిలో స్నానం చేస్తే మతతత్వం కనిపిస్తుందా..?**
**-వాటికన్ సిటీ, ఇఫ్తార్ విందువులకు పోతే దారిద్ర్యం పోతుందా..?**
**-బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి**
**-కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున్ కార్గే వాఖ్యలను విమర్శించిన శ్రీవర్ధన్ రెడ్డి**



**షాద్ నగర్, జనవరి 28(నీలగిరి ఎక్స్‌ప్రెస్)** సోమవారం మధ్యప్రదేశ్ లో జరిగిన బహిరంగ సభలో కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున్ కార్గే గారు గంగలో మునక వేస్తే దారిద్ర్యం నశిస్తుందా అని చెసిన వాఖ్యలను శ్రీవర్ధన్ రెడ్డి గారు తీవ్రముగా ఖండించారు. మొదటి నుండి కూడా సనాతన ధర్మానికి హిందు ధర్మానికి వ్యతిరేక భావజాలం కాంగ్రెస్ పార్టీది అని అన్నారు. ప్రపంచమంతా కూడా కుల మతాలకు అతీతంగా ఎంతో మంది కుంభమేళ లో పాల్గొని గంగలో స్నానం చేస్తున్నారని, భక్తి భావన చాటుకుంటున్నారని ఈ కుంభమేళా కారణముగా ఎంతో మందికి ఉపాధి ,హొటల్స్ ,టూరిజం పైన ఆధారపడిన వారికి ఎంతో ఉపాధి ప్రభుత్వానికి ఆదాయం లభిస్తుందని దాన్ని డిగ్రేట్ చేయటమే కాంగ్రెస్ ముఖ్య ఉద్దేశమని అన్నారు. సనాతన ధర్మం అనేది ఆధ్యాత్మిక భావన,హిందువులకు విశ్వాసమని వేల సంవత్సరాల చరిత్ర కలిగినటువంటి గొప్ప హిందూ ధర్మాన్ని వ్యతిరేకంగా బహిరంగ సభలో ఏ విధంగా మాట్లాడుతున్నారో దేశంలో ఉన్న హిందువులందరు కూడా అర్థం చేసుకోండి మరియు కాంగ్రెస్ పార్టీ లో ఉన్న హిందువులు కూడా అర్థం చేసుకోవాలని అన్నారు. ఇఫ్తార్ విందువులకు పోతే దారిద్ర్యం పోతుందా,వాటికన్ సిటీ లో పాల్గొంటే పేదరికం పోతుందా..? అని ప్రశ్నించారు. అన్ని మతాల యొక్క విశ్వాసలను కాపాడాల్సినటువంటి పార్టీ కేవలం , హిందూ ధర్మానికి హిందూ సంప్రదాయాలకు వ్యతిరేకంగా కాంగ్రెస్ విధానం ఉందని కార్గే గారి ఆలోచన విధానం తో ప్రజలు స్పష్టంగా అర్థం చేసుకోవాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారం లో ఉన్న రాష్ట్రాలలో పూర్తిగా సనాతన ధర్మానికి వ్యతిరేకంగా వ్యవహారిస్తున్నారని మండిపడ్డారు.

# ఉర్కొండపేట ఆంజనేయస్వామి రథోత్సవంలో పాల్గొన్న ప్రముఖులు



**ఉర్కొండ, జనవరి 28 (నీలగిరి ఎక్స్ప్రెస్)** జడ్చర్ల నియోజకవర్గంలోని ఉర్కొండపేటలో మంగళవారం తెల్లవారుజామున శ్రీ పబ్బతి ఆంజనేయస్వామి రథోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి,కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మరియు మాజీ ఎంపీపీ శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు. కల్వకుర్తి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు శ్రీనివాస్ యాదవ్ రథోత్సవం సందర్భంగా మాట్లాడుతూ, నాగర్ కర్నూల్ జిల్లాలో ప్రసిద్ధమైన ఊర్కొండ ఆంజనేయస్వామి దేవాలయానికి తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించి దేవాలయ అభివృద్ధి లో పాలుపంచుకోవాలని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మున్సిపల్ మాజీ చైర్మన్ ఎడ్మ సత్యం, మాజీ మార్కెట్ చైర్మన్ విజయ్ గౌడ్, మాజీ ఎంపీపీ గోవర్ధన్, మాజీ సర్పంచులు మ్యాకల శ్రీనివాసులు, బోస్ వెంకటయ్య, లింగం గౌడ్, నాయకులు శరత్ చంద్ర శర్మ, బన్నె శ్రీధర్, విష్ణువర్ధన్ యాదవ్, టి.వి గౌడ్, నరేందర్ గౌడ్, మహేష్ నేత, కృష్ణ యాదవ్, రాజు, సాయి బాబా తదితరులు పాల్గొన్నారు.

# రమేశ్ కోడిచెర్లకు డాక్టరేట్






**ఆమనగల్లు,జనవరి 28(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
హైదరాబాద్ చిక్కడపల్లి లో గల శ్రీ త్యాగరాయ గణ సభ హాల్లో మనం పౌండేషన్ ఫౌండర్ చైర్మన్ డాక్టర్ చక్రవర్తి ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న కార్యక్రమంలో వివిధ రంగాల కళాకారులను మరియు ముఖ్యంగా సేవాదృతంతో సేవ చేసేటువంటి వారిని గుర్తించి ప్రతిభ పురస్కారం. సేవ పురస్కారం అవార్డులను ప్రశంస పత్రం అందజేసి ఘనంగా సన్మానించారు . డాక్టర్ కోడిచర్ల రమేష్ ఆకుతోటపల్లి, ఎన్నో సంవత్సరాల నుంచి కుష్టి వ్యాధిగ్రస్తులకు, వృద్ధులకు,దివ్యాంగులకు,అనాధలకు,బ్లైండ్స్ వారికి మరెన్నో ఆశ్రమాలకు మనస్ఫూర్తిగా సేవ రూపంలో సమాజ సేవ చేస్తున్నటువంటి రమేశ్ కోడిచెర్లను గుర్తించి మనం ఫౌండేషన్ ద్వారా సౌత్ ఆఫ్రికా యూనివర్సిటీ వారు డాక్టరేట్ను. రాజ్యసభ సభ్యులు, జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య, ఎంపీ ఎలమంచి వెంకటరమణ, సెంటర్ పోలీస్ ఆర్గనైజేషన్. డాక్టర్ కటకం భాస్కర్ గుప్త, శ్రీ హనుమాన్ టెంపుల్ ట్రస్ట్ బోర్డ్. ప్రముఖుల చేతుల మీదుగా రమేశ్ కోడిచెర్ల ఆకుతోటపల్లి కి డాక్టరేట్ అవార్డును ప్రదానం చేశారు. సామాజిక సేవకుడు రమేష్ కోడిచర్ల మాట్లాడుతూ సేవా కార్యక్రమాలు చేయడంతో చాలా సంతోషంగా ఉంది అని వారు అన్నారు. నా సేవలు గుర్తించిన సౌత్ ఆఫ్రికా యూనివర్సిటీకి, డాక్టర్ చక్రవర్తి, ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆకుతోటపల్లి గ్రామ ప్రజలు యువకులు సామాజిక సేవకుడు రమేష్ కోడిచర్ల కు శుభాకాంక్షలు తెలిపారు.

## ఎట్టకేలకు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల నూతన భవన నిర్మాణానికి భూమి కేటాయింపు ఉత్తర్వులు జారీ

**–కళాశాల భూమి కేటాయింపు కై ప్రత్యేక చొరవ చూపిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**



**షాద్ నగర్, జనవరి28(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
చాలా కాలంగా పెండింగ్ లో ఉన్న పాలిటెక్నిక్ కళాశాల భూమి కేటాయింపు ఉత్తర్వులను కలెక్టర్ జారీ చేశారు. ఫరూఖ్ నగర్ మండలంలోని లింగారెడ్డి గూడ గ్రామంలోని అలీ సాబ్ గూడ శివారు లోని సర్వే నంబర్ 21 లో పాలిటెక్నిక్ కళాశాలకు 3-00 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం జీవో ఎంఎస్ నెంబర్ - 109 ద్వారా కేటాయించింది. అట్టి జిఓ ఆధారంగా తేదీ 27.01.2025 నాడు ప్రొసీడింగ్ నెం. LCI/255/2024 ద్వారా జిల్లా కలెక్టర్ భూమిని కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేస్తూ ఉన్నత విద్య శాఖ (హైయర్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ )కి భూమిని కేటాయింపు పూర్తి చేయలని స్థానిక ఫరూఖ్ నగర్ తహసీల్దార్ కు ఆదేశాలు జారీ చేశారు. పై భూమి కేటాయింపు విషయం లో సేరి కల్చర్ డిపార్ట్మెంట్ నుంచి భూమి బదలాయింపు ఉత్తర్వులు పొందే విషయంలో స్థానిక శాసన సభ్యులు వీర్లపల్లి శంకర్ కీలకంగా వ్యవహరించారు. శాఖల అధిపతులతో మాట్లాడి భూమి కేటాయింపుకై మార్గం సుగమం చేశారు. కావున స్థానిక పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ పరమేశ్వర్, శాఖధిపతులు విజయ్ కుమార్, లక్ష్మయ్య ప్రసాద్, ఏవో శీతల్ తదితర సిబ్బంది, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి తదితరులు షాద్ నగర్ ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల భవన నిర్మాణానికి సౌత్ గ్లాస్ యజమాని శైలేష్ కుమార్ అగర్వాల్ 11 లక్షల రూపాయల విరాళం అందజేత



**షాద్ నగర్, జనవరి 28(నీలగిరి ఎక్స్ ప్రెస్**
:షాద్ నగర్ పట్టణ ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన భవన నిర్మాణానికి కృషి చేస్తున్న స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పిలుపుతో పలువురు దాతలు స్పందిస్తున్నారు. ఈ నేపద్యంలో ఫరూఖ్ నగర్ మండలం చింత గూడ గ్రామంలోని సౌత్ గ్లాస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ యజమాని శైలేష్ కుమార్ అగర్వాల్ నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ కళాశాలకు 11 లక్షల రూపాయలు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేతుల మీదుగా అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఈ ప్రాంతంలో విద్య అభివృద్ధికై సహకరిస్తున్న దాతల సహకారంతో మరువలేనిది అని పేర్కొన్నారు. విద్యార్థుల బంగారు భవిష్యత్తు ను అందించడం కోసం తన వంతు ప్రయత్నంగా జూనియర్ కళాశాల నిర్మాణానికి శ్రీకారం చుట్టానని పేర్కొన్నారు. నియోజకవర్గంలో విద్య,వైద్యానికి పెద్ద పీట అని వేస్తానని తెలిపారు. అనంతరం శైలేష్ కుమార్ అగర్వాల్ ను సన్మానించారు. కార్యక్రమంలో అగ్గనూర్ బస్వం ,శ్రీకాంత్ రెడ్డి, సాదిక్ ,శేఖర్ గౌడ్,గిరి గౌడ్ తుపాకుల శేఖర్, శ్రీహరి,సీత రాములు తదితరులు పాల్గొన్నారు.

## బాలుర ఉన్నత పాఠశాలని సందర్శించిన ఎంఈఓ



**దేవరకొండ, జనవరి 28 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
దేవరకొండ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలను ఈరోజు దేవరకొండ ఎంఈఓ మాతృనాయక్ సందర్శించారు. తరగతి గదుల్లోకి వెళ్లి విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనాన్ని రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. పదవ తరగతి విద్యార్థులకు స్పెషల్ క్లాసులు తీసుకొని ఉత్తీర్ణత శాతాన్ని పెంచాలని ఉపాధ్యాయులకు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం శ్రీనివాస్, ఉపాధ్యాయులు అబుద్ అలీ, లోక్య, పండరినాథ్ పాల్గొన్నారు.

## డిసిసి ఉపాధ్యక్షుడిగా పైళ్ల సోమిరెడ్డి

**ఆలేరు ఆర్సీ, జనవరి 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
తెలంగాణ రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆదేశానుసారం యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రేస్ పార్టీ ఉపాధ్యక్షుడిగా పైళ్ల సోమిరెడ్డిని నియమిస్తున్నట్టుగా యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు అండెం సంజీవ రెడ్డి నియామక పత్రం అందజేశారు.ఈసందర్భంగా పైళ్ల సోమిరెడ్డి మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, టిపిసిసి ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్కి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి,మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి, ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్యకి, భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డికి, యాదాద్రి భువనగిరి జిల్లా డిసిసి అధ్యక్షుడు అండెం సంజీవ రెడ్డిలకు ప్రత్యేక ధన్యవాదాలు మరియు కృతజ్ఞత తెలియజేశారు.

## ఇంజనీరింగ్ విద్యార్థినికి ల్యాబ్ ట్యాబ్ బహుకరించిన దేవరకద్ర ఎమ్మెల్యే జి ఎమ్ ఆర్



**కొత్తకోట, జనవరి 28(నీలగిరి ఎక్స్ ప్రెస్) :**
కొత్తకోట మండలం మీరాసిపల్లి గ్రామానికి చెందిన పసుపుల రాములుకుమార్తె పసుపుల పూజ అనే విద్యార్థినికి మంగళవారం ల్యాబ్టాబ్ను దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి బహుమతిగా అందజేశారు. హైదరాబాద్ లోని సంతోష్ నగర్ లోని బోజిరెడ్డి ఇంజనీరింగ్ ఉమెన్స్ కాలేజీలో బీటెక్ సెకండియర్ చదువుతూ చదువుకోడానికి ఇబ్బంది అవుతుందన్న విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే పై చదువుల నిమిత్తం ల్యాప్ టాప్ అవసరం ఉందని దేవరకద్ర ఎమ్మెల్యే జి ఎం ఆర్ స్పందించి, మంగళవారం స్థానిక నాయకుల సమక్షంలో ఆ విద్యార్థినికి ల్యాప్ టాప్ అందజేసి, మంచిగా చదువుకుని మీ ఇంటికి, మీ ఊరికి మంచి పేరు తీసుకురావలని ఆమెను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన వెంట కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొత్తూరు నిలవర్ధన్ రెడ్డి, రాములు, శివ, నందు కుమార్, సాయికిరణ్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## క్రికెట్ లో చరిత్ర సృష్టించిన తెలుగమ్మాయి



**కౌలాలంపూర్, జనవరి 28 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఐసీసీ యూ-19 టీ20 మహిళా ప్రపంచకప్ లో భద్రాచలానికి చెందిన గొంగడి త్రిష చరిత్ర సృష్టించింది. త్రిష యూ-19 టీ20 ప్రపంచకప్ లో సెంచరీ సాధించిన తొలి బ్యాటర్ గా వరల్డ్ రికార్డు నమోదు చేసింది. తన ప్రతిభను మళ్లీ నిరూపిస్తూ, కౌలాలంపూర్ లోని మ్యాచ్ లో స్కాట్లాండ్ పై 53 బంతుల్లో శతకం సాధించి త్రిష అందరినీ ఆశ్చర్యపరిచింది. ఈ విజయంతో భారత మహిళల క్రికెట్ జట్టుకు గర్వకారణంగా నిలిచింది. స్కాట్లాండ్ జట్టు మరియు భారత్ జట్టు మధ్య జరిగిన మ్యాచ్ లో త్రిష ఆకట్టుకునే ప్రదర్శన కనబరిచింది. తన ఆటతీరు, బ్యాటింగ్ నైపుణ్యం మరియు పట్టుదలతో త్రిష క్రికెట్ లో కొత్త శిఖరాలను చేరింది.

## వెల్దపిడిఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా సంతోష్

**వెల్దండ, జనవరి 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఖమ్మంలో జరిగిన పిడిఎస్యు తెలంగాణ రాష్ట్ర ఎన్నికల్లో వెల్దండ మండలం నుండి ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నాయకుడు సంతోష్, పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడారు. యూనివర్సిటీ సమస్యలు మరియు విద్యార్థుల సమస్యల పైన నిరంతరం



పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. సంతోష్ నూతన పదవిలోకి రావడం వెల్దండ మండలానికి గర్వకారణంగా నిలిచింది. సంతోష్ మాట్లాడుతూ, "విద్యార్థుల హక్కుల కోసం మా పోరాటం ఎప్పటికీ ఆగదు. వారి సమస్యలు పరిష్కారం కావాలంటే కృషి చేయడం మా బాధ్యత," అని అన్నారు.

## రాష్ట్రానికి పెట్టుబడులు సాధించిన సీఎం రేవంత్ రెడ్డికి దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ శుభాకాంక్షలు



**హైదరాబాద్, జనవరి 28 (నీలగిరి ఎక్స్ప్రెస్)**
: రాష్ట్ర అభివృద్ధి కోసం పలు అంతర్జాతీయ కంపెనీలతో లక్ష 78 వేల కోట్ల రూపాయల పెట్టుబడుల ఒప్పందాలతో విదేశీ పర్యటన ముగించుకుని వచ్చిన సందర్భంగా, గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ మర్యాదపూర్వకంగా కలుసుకుని శుభాకాంక్షలు తెలిపారు. విదేశీ పర్యటన ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రాభివృద్ధి లోకాహితం కోసం చేసిన కృషి పట్ల ఎమ్మెల్యే బాలు నాయక్ ప్రశంసలు తెలిపారు. ముఖ్యమంత్రి నేతృత్వంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు పటిష్టంగా అమలు చేయాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో ఎప్పటికప్పుడు సమగ్ర అభివృద్ధి జరుగుతుందని, రానున్న రోజుల్లో మరింత ప్రగతికి దోహదపడాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**యాచారం,జనవరి 28 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
యాచారం మండలం 33కేవీ నందివనపర్తి విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. విద్యుత్ లైన్ల మరమ్మతు పనులు చేయనుండడంతో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం5 గంటలవరకూ నంది వనపర్తి ఇండస్ట్రియల్ ఫిడర్ , నంది వనపర్తి , నజ్దిక్ సింగారం, బొలిగుట్ట తండ, కొమ్మోని బావి, అయ్యవారి గూడ, పరిధిలో సరఫరా ఉండదని, ఇందుకు వినియోగదారులు సహకరించాలన్నారు.

## నాటు సారాపై విస్తృతమైన దాడులు

**– కేసుల నమోదు**



**ఆమనగల్, జనవరి 28 (నీలగిరి ఎక్స్ప్రెస్)**
తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డ్రగ్స్ రహిత, మత్తు పదార్థాల రహిత, గుడుంబా రహిత కార్యక్రమంలో భాగంగా ఆమనగల్ ప్రొహిబిషన్ & ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని నాలుగు మండలాలు మాడుగుల, కడ్తల్, తలకొండపల్లి మరియు అమనగల్ లో విస్తృతమైన దాడులు నిర్వహించారు. విశ్వసనీయ సమాచారం మేరకు ఈ ఉదయం నాటు సారాపై విస్తృతమైన దాడులు నిర్వహించారు. మాడుగుల మండలంలోని జగ్గు తండా, జరుపుల తండా గ్రామపంచాయతీలో మొత్తం 5 కేసులు నమోదు చేశారు. జగ్గు తండాలో రాతలావత్ బుజ్జి, రాతులావత్ వెంకట్ రామ్, రాత్లావత్ రాఖి అనే ముగ్గురుపై కేసులు నమోదు చేశారు. ఈ దాడిలో మొత్తం 8 లీటర్ల సారాయిని సీజ్ చేయడం జరిగింది. అదేవిధంగా, 200 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేయగా, 25 కేజీల బెల్లం సీజ్ చేశారు. ఈ దాడుల్లో ఎస్సై అరుణ్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ శంకర్, దశరథ్, బాబు, సురేష్ బాబు పాల్గొన్నారు.

# సిపిఎం నాల్గవ రాష్ట్ర మహాసభలలో ప్రజా సమస్యలపై చర్చలు

**సంగారెడ్డి, జనవరి 28 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**

సిపిఎం నాల్గవ రాష్ట్ర మహాసభలు జనవరి 25 నుండి 28 వరకు సంగారెడ్డిలో జరిగాయి. ఈ మహాసభల్లో నాగర్ కర్నూల్ సిపిఎం పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు. జిల్లా కార్యదర్శి పర్వతాలు మాట్లాడుతూ, నాలుగు రోజులుగా జరిగిన మహాసభల్లో అనేక విషయాలు చర్చించామని, ప్రజా సమస్యలకు సంబంధించి 49 తీర్మానాలు ప్రవేశపెట్టి ఆమోదించామని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం కేంద్ర మరియు రాష్ట్ర పాలకవర్గాలు కృషి చేయాలని, లేదంటే రాబోయే రోజుల్లో ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. మహాసభల్లో ఆలిండియా పొలిటి బ్యూరో సభ్యులు ప్రకాష్ కారత్, బీవీ. రాఘవులు, విజయ్ రాఘవన్, బ్రుందాకారత్ ఉపన్యాసించారు. అనంతరం నూతన రాష్ట్ర కమిటీని సభ ఎన్నిక చేసింది. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా నుండి వర్ధన్ పర్వతాలు, పుట్ట ఆంజనేయులు రాష్ట్ర కమిటీకి ఎన్నికయ్యారు. తెలంగాణ రాష్ట్ర నూతన




కార్యదర్శిగా దళిత సామాజిక వర్గం నుండి ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా నుండి ఎన్నికైన కామ్రేడ్ జాన్వెస్లీకి నాగర్ కర్నూలు జిల్లా తరఫున అభినందనలు తెలిపారు. రాష్ట్ర మహాసభలో నాగర్ కర్నూలు జిల్లా నుండి జిల్లా కార్యదర్శి పర్వతాలతో పాటు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి. ఆంజనేయులు, ఆర్. శ్రీనివాసులు, కందికొండ గీత, సి. ఆంజనేయులు, మరియు జిల్లా కమిటీ సభ్యులు శంకర్ నాయక్, మల్లేష్, నిర్మల, బాలస్వామి, అశోక్, నరసింహ, ఈశ్వర్, శివ వర్మ పాల్గొన్నారు.

# చెట్టు = అమ్మ, చెత్త = రోగం

చెట్టు మన జీవితానికి అమ్మంత ప్రాముఖ్యమైనది. అది మనకు ప్రాణవాయువును అందిస్తుంది, ప్రకృతిని సంరక్షిస్తుంది, మన శ్రేయస్సుకు తోడ్పడుతుంది. చెట్టు ఉంటే జీవితం ఉందని చెప్పడం అసత్యం కాదు. మరోవైపు, చెత్త అనేది రోగాలకు కారణమవుతుంది. చెత్త ఎక్కడైతే పేరుకుపోతుందో అక్కడ పర్యావరణం కలుషితమవుతుంది, నీరు, గాలి, నేల నాశనం అవుతాయి.

**చెట్టు ఎలా అమ్మలా ఉంటుంది:**

-మనకు ఆక్సిజన్ అందిస్తుంది.
-నీడ, చల్లదనం, ఆహారం, చెక్క, ఔషధాలు అందిస్తుంది.
-ప్రకృతి మనుగడలో కీలక పాత్ర పోషిస్తుంది.

**చెత్త ఎలా రోగంగా మారుతుంది:**

-చెత్త పేరుకుపోతే దోమలు, చీమలు, బ్యాక్టీరియా పుట్టుక.
-కాలుష్యం వల్ల శ్వాసకోశ, నీరు మరియు ఆహారానికి సంబంధించిన రోగాలు.

చెట్టు మన జీవితానికి అమ్మవంటిది. అందుకే మనం చెట్లను నాటాలి, వాటిని కాపాడాలి.

చెత్త మన జీవనానికి రోగం. అందుకే చెత్తను తగ్గించాలి, పునర్వినియోగం చేయాలి, పర్యావరణాన్ని స్వచ్ఛంగా ఉంచాలి.

"ప్రకృతిని ప్రేమిద్దాం, జీవనాన్ని కాపాడుకుందాం!"
మీ నరేష్ దండు సామాజిక కార్యకర్త

# కాటమయ్య గుట్టపై పాపన్న గౌడ్ విగ్రహ ప్రతిష్టకు ప్రముఖులకు ఆహ్వానం





**హైదరాబాద్, జనవరి 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

ఈ నెల 30, 31 తేదీల్లో ఆమనగల్లోని కాటమయ్య గుట్టపై శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మరియు శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ కార్యక్రమాలు జరగనున్నాయి. ఈ కార్యక్రమాలకు ఆహ్వాన పత్రికను కల్వకుర్తి మాజీ శాసనసభ్యులు గుర్క జయపాల్ యాదవ్, తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ గార్లను హైదరాబాదులో వారి నివాసాల్లో ఆలయ కమిటీ సభ్యులు అందజేశారు.

ఈ సందర్భంగా జైపాల్ యాదవ్ మాట్లాడుతూ, బహుజన విప్లవ వీరుడు శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వందల సంవత్సరాల క్రితమే బడుగు బలహీనవర్గాలు మరియు మైనార్టీలను ఏకం చేసి రాజ్యాధికారానికి పోరాడిన మహాయోధుడని, అలాగే మహిళలు మరియు బడుగు బలహీన వర్గాలు విద్యావంతులు కావాలని ఆకాంక్షించిన అపర మేధావి



అని కొనియాడారు. గోలి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, నేటి యువత పాపన్న గౌడ్ పోరాట పటిమను అలవర్చుకొని సమస్యలపై పోరాడాలని, ఆయన ముస్లిం మైనార్టీలు, చాకలి, మంగలి, దూదేకుల, కుమ్మరి, యాదవ మొదలైన కులాలను ఐక్యం చేసి పోరాడిన మహాయోధుడని అన్నారు. జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, పాపన్న గౌడ్ 12,000 సైన్యంతో 20 కోటలను నిర్మించి, గోల్కొండ కోటను ఏలి ఢిల్లీ సుల్తానులకు చెమటలు పట్టించిన మహాయోధుడని, 350 సంవత్సరాల క్రితమే దళిత, బడుగు, బలహీన వర్గాలను ఐక్యం చేసి గోల్కొండ కోటను జయించిన గొప్ప యోధుడని అన్నారు. చత్రపతి శివాజీ సమకాలికుడైన ఈ మహా వీరుని విగ్రహాన్ని నాలుగు మండలాల కూడలి ఆమనగల్లోని కాటమయ్య గుట్టపై ఆవిష్కరించడం దళిత, బడుగు బలహీన వర్గాలకు మరియు గౌడ సోదరులకు గర్వకారణంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తాలూకా గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, కంఠమేశ్వర దేవాలయ చైర్మన్ చుక్కల్లాజి గౌడ్, దేవాలయ కమిటీ ఉపాధ్యక్షులు దూసకంటి యాదయ్య గౌడ్, మండల గౌడ సంఘం అధ్యక్షులు చుక్క నిరంజన్ గౌడ్, ఆమనగలు మున్సిపాలిటీ గౌడ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి గోదా సతీష్ గౌడ్, గౌడ సంఘం నాయకులు గుంద్రాతి పాండు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ ను కలిసిన తెలంగాణ మెడికల్ అండ్ పబ్లిక్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కర్నాటి సాయి రెడ్డి...




**హైదరాబాద్, జనవరి 28(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

హెచ్1 ఐఎన్టీయూసి రాష్ట్ర అధ్యక్షులు కర్నాటి సాయి రెడ్డి ఆధ్వర్యంలో వివిధ జిల్లాల నుండి విచ్చేసిన మహిళా హెల్త్ అసిస్టెంట్లు, సూపర్వైజర్లు, పిహెచ్ ఎన్ డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ డాక్టర్ రవీందర్ నాయక్ ను కలిసి రిప్రజెంటేషన్ ఇవ్వడం జరిగింది. ఈ రిప్రజెంటేషన్ లోని ముఖ్యంశాలు హెల్త్ అసిస్టెంట్లు సూపర్వైజర్లుగా, సూపర్వైజర్లకు పిహెచ్ ఎన్ లుగా, పిహెచ్ ఎన్ లకు సిహెచ్ఓ ప్రమోషన్లు వెంటనే ఇవ్వాలని కోరడం జరిగింది. మహిళా హెల్త్ అసిస్టెంట్లకు వెంటనే ట్రైనింగ్ ఇచ్చి సూపర్వైజర్లుగా ప్రమోషన్ కల్పించాలని కోరనైనది. పబ్లిక్ హెల్త్ నర్సింగ్ ఆఫీసర్ పోస్టును వెంటనే అమలు చేయాలని కోరడం జరిగింది.ఆ తర్వాత మహిళా విభాగం హెచ్ వన్ యూనియన్ ఎన్నికలు నిర్వహించి అధ్యక్ష కార్యదర్శులను ఎన్నుకోవడం జరిగింది. మహిళా విభాగం అధ్యక్షురాలిగా లూర్దు మేరీ మరియు కార్యదర్శిగా యాదమ్మలను ఎన్నుకోవడం జరిగింది. పూర్తిస్థాయి కమిటీని త్వరలోనే నియమిస్తామని అధ్యక్షులు కర్నాటి సాయి రెడ్డి ప్రకటించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రాజశేఖర్, సువర్ణ, పద్మశ్రీ, సుజాత,అమరేశ్వరి వనకుమారి, శాంతాబాయి, శాంత, జయశీల, భారతి సుకుమారి, దయామని, పుష్పావతి, కే.వల్లి తదితరులు పెద్ద సంఖ్యలో మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

# మారకద్రవ్యాలను రూపుమాపడానికి పనిచేద్దాం

-కార్పొరేట్ విద్యా సంస్థలను కట్టడి చేద్దాం
-ఎన్ ఎస్ యు ఐ సెక్రెటరీ నందు కుమార్ రెడ్డి

**వనపర్తి, జనవరి 28(నీలగిరి ఎక్స్ ప్రెస్):**

మారకద్రవ్యాలను రూపుమాపుదాం, కార్పొరేట్ విద్యా వ్యవస్థను కట్టడి చేద్దామని ఎన్ ఎస్ యు ఐ వనపర్తి జిల్లా సెక్రటరీ కర్నాటి నందు కుమార్ రెడ్డి మంగళవారం స్టేట్ యూత్ ప్రెసిడెంట్ శివ చరణ్ను కలిసిన సందర్భంగా అన్నారు. తెలంగాణ స్టేట్ యూత్ ప్రెసిడెంట్ జక్కిడి శివ చరణ్ ను మర్యాద పూర్వకంగా కలిసిన ఆయన కార్పొరేట్ హాస్టల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి గ్రామీణ ప్రాంతాల్లో కూడా డ్రగ్స్ విస్తరిస్తున్న విధానాల గురించి శివ చరణ్ కు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారు మారకద్రవ్య రాహిత సమాజం కోసం కలిసి ఎంతో కృషి చేసి ఈ రాష్ట్ర అభివృద్ధి కి నూతన



ఒరవడిని సృష్టిస్తు యువతరాన్ని రాజకీయాల్లోకి మలుపు తీప్పి విద్యార్థుల బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దుకునే విధంగా ఒకరికి ఒకరు మార్గదర్శి గా ఉండే తత్వాన్ని విద్యార్థుల్లో తీసుకురావాల్సిన సమయం ఆసన్నామైనది కావునా గ్రామాల్లో చిన్న వయస్సులో తెలిసో తెలియక ఎంతో మంది యువతరం చేసిన తప్పుడు పనులకు బానిసై వ్యసనాలకు అలవాటై అనారోగ్యం పాలువుతున్నారు, కుటుంబ వ్యవస్థ చితికిపోయి బంగారు జీవితన్ని నాశనం చేసుకోని జైలు జీవితాన్ని అనుభవిస్తున్నారు,ముఖ్యంగా తల్లిదండ్రులు ఉపాధ్యాయులు శ్రద్ధవహించాలిఅని,15 సంవత్సరాల నుంచి 30 సంవత్సరాల లోపు వారే అధికంగా ఉండడం ఆందోళనా కల్గిస్తుందిన్నారు.దేశాన్ని కి పట్టు కొమ్మలు గ్రామాలే కాబట్టి గ్రామాలల్లో మాదక ద్రవ్య రాహిత సమాజం కోసం అనే మాట వినబడాలి అనే సందేశాన్ని ప్రతి గ్రామంలో వినబడాలి అనే సంకల్పంతో ఈ ప్రజా ప్రభుత్వం పని చేసే విధంగా అందరం చేద్దామని ఆయన అన్నారు.

# బెంగళూరులో 'అద్దె' అవస్థలు

**బెంగళూరు, జనవరి 28(నీలగిరి ఎక్స్ ప్రెస్)**



ఎలక్ట్రానిక్ సిటీ బెంగళూరులో ఇంటి యజమానులు తమకు చుక్కలను చూపిస్తున్నారని అద్దె వాసులు వాపోతున్నారు. అందుకు సంబంధించి ఓ ఇష్యూ 'లింక్ డ్ ఇన్' సోషల్ మీడియాలో ట్రెండింగ్ అవుతోంది. ఇంటి ఓనరు రెంటర్ వద్ద మొదట 1.75లక్షలు డిపాజిట్ గా తీసుకుని, ఆ ఇంటిని వెకేట్ చేసే సమయంలో రిటర్న్ ఇచ్చేందుకు కొర్రీలు పెడుతున్నాడని చెప్పుకొచ్చాడు స్టార్టప్ వ్యవస్థాపకుడు.

# ముున్సిపాలిటీగా మారిన చేవెళ్ల గ్రామ పంచాయతీ



**చేవెళ్ల, జనవరి 28 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**

ఎట్టకేలకు చేవెళ్ల గ్రామ పంచాయతీ మున్సిపాలిటీగా మారింది. మున్సిపాలిటీగా మారడంతో మంగళవారం కొత్తగా నియమితులైన కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ప్రజాసేవలో కొత్త అధ్యాయాన్ని ప్రారంభిస్తూ, చెవెళ్ల ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయనున్నట్లు కృష్ణమోహన్ రెడ్డి తెలిపారు.



# జిల్లా ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సంఘం గౌరవ అధ్యక్షుడిగా బాలాసింగ్



**కల్వకుర్తి, జనవరి 28 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**

జిల్లా ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సంఘం గౌరవ అధ్యక్షుడిగా తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి సభ్యులు బాలాసింగ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అదేవిధంగా, కల్వకుర్తి డిపో అధ్యక్షునిగా కాంగ్రెస్ పార్టీ నాయకులు సంజీవ్ కుమార్ యాదవ్ ఎన్నికయ్యారు. ఠాగూర్ బాలాసింగ్ మరియు సంజీవ్ కుమార్ యాదవ్ ఆర్టీసీ సమస్యలు మరియు బీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

# మార్కెట్ యార్డ్ ను సందర్శించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ



**అచ్చంపేట, జనవరి 28 (నీలగిరి ఎక్ర్స్ప్రెస్)**

అచ్చంపేట పట్టణ పరిధిలో నిన్న మార్కెట్ కమిటీ యార్డులో జరిగిన దాడి తీవ్ర దుమారం రేపింది. మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ భర్తపై మరియు మార్కెట్ కమిటీ డైరెక్టర్ పై జరిగిన దాడి పూర్తివివరాలు తెలుసుకునేందుకు ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ నిన్న ఆసక్తి చూపారు. ఎమ్మెల్యే వంశీకృష్ణ, మార్కెట్ యార్డ్ కార్యాలయంలో రైతు కూలీలను మరియు ట్రేడర్స్‌తో సమావేశమై ఈ దాడి పైన పూర్తి వివరాలు చర్చించారు. "రైతుల ముసుగులో ఇలాంటి దాడులు సమంజసం కావు. ఇలాంటి దాడులను ఉపేక్షించబోము" అని ఆయన స్పష్టం చేశారు.

# మాస శివరాత్రి సందర్భంగా స్వామివారి పూజలో పాల్గొన్న భక్తులు



**వెల్దండ జనవరి 28( నీలగిరి ఎక్స్ ప్రెస్**

: వెల్దండ మండల కేంద్రంలో గల గుండాల గ్రామంలో శ్రీ అంబ రామలింగేశ్వర స్వామి దేవస్థానం అతి పురాతనమైన దేవస్థానము మరియు ప్రసిద్ధిగాంచిన షైవక్షేత్రము గుండాల శ్రీ అంబ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ఈరోజు మాస శివరాత్రి సందర్భంగా స్వామివారికి ఏకాదశి రుద్రాభిషేకము విశేషాలంకరణ అష్ట స్తోత్తర శతనామార్చన నీరాజనం నిర్వహించడం జరిగినది ఈ పూజా కార్యక్రమం అనేక ప్రాంతంలోని వచ్చినటువంటి భక్తులు గుండంలో స్నానములు ఆచరించి అభిషేకంలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు అయినారు దేవాలయ అర్చకులు ఆలయ సిబ్బంది కమిటీ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు

# ఇచ్చినమాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ధన్యవాదాలు

**–అల్వాల మాజీ ఉపసర్పంచ్ గౌనిసుదర్శన్ రెడ్డి**



**పెద్దమందడి, జనవరి 28(నీలగిరి ఎక్స్‌ప్రెస్) :**

రైతులకు ఇచ్చినమాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వనపర్తి మ్మెల్యే మేఘా రెడ్డిలు రైతు భరోసా ఇచ్చి మాట నిలబెట్టుకున్నారాని,అల్వవాలా మాజీ ఉప సర్పంచ్ సుదర్శన్ రెడ్డిఅన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు కాంగ్రెస్ ప్రభుత్వానికి రుణపడి ఉంటారని ప్రభుత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఇంద్రమ్మ రాజ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల అభివృద్ధి కోసం పాటుపడుతుందని ఇచ్చిన హామీల్లో భాగంగా జనవరి 26 గణతంత్ర దినోత్సవం నుంచి రైతుల ఖాతాల్లో రైతు భరోసా ఇంద్రమ్మ ఆత్మీయ భరోసా పథకానికి సంబంధించిన డబ్బులను జమ చేస్తున్నారని పేర్కొన్న రేవంత్ రెడ్డి సర్కార్ ఇచ్చిన మాట ప్రకారమే సోమవారం నుంచి రైతు ఖాతాలో రైతు భరోసా డబ్బులను జమ చేస్తుందని ఉప సర్పంచ్ సుదర్శన్ రెడ్డి అన్నారు రైతన్నల ఖాతాల్లోడబ్బులు జమ అయినట్లు మెసేజ్లు వస్తున్నాడంతో రైతులకు ఆనందం వ్యక్తం చేస్తున్నట్లు అయనఅన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ప్రతి హామీని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని,గతంలో రాష్ట్రాన్ని పాలించిన టిఆర్ఎస్ ప్రభుత్వం అప్పుల కుప్పగా మార్చిందని వారు అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమానికి పాటుపడుతూ ఉందని అన్నారు హామీలను నెరవేర్చే ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని వారు అన్నారు. పైలెట్ గ్రామాన్ని ఎంపిక చేసిన ఎమ్మెల్యే మెగా రెడ్డికి గ్రామం ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఉపాధి హామీ పథకంలో చేపట్టిన పనులను మార్చి మాసం లోగా పూర్తి చేసి లక్ష్యాలను సాధించాలి

**–జిల్లాఆదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్**



**వనపర్తి, జనవరి 28(నీలగిరి ఎక్స్ ప్రెస్) :**

జిల్లాలో ఉపాధి హామీలో భాగంగా చేపట్టిన పనులను ఈ ఏడాది మార్చిలోపు పూర్తి చేసి, లక్ష్యాలను సాధించాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థల సంచిత్ గంగ్వార్ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఉపాధి హామీ లక్ష్యాలపై ఎంపీఓలు, ఏపీఓలతో డి ఆర్ డి ఓ ఉమాదేవితో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధి హామీలో భాగంగా చేపట్టిన పనులను ఈ ఏడాది మార్చిలోపు పూర్తి చేయాలని ఆదేశించారు. ఉపాధి హామీ కూలీలకు వందరోజుల పని లక్ష్యాన్ని పూర్తి చేయాలని ఆదేశించారు. అదేవిధంగా కూలీలకు సమయానుసారంగా పేమెంట్లు పూర్తి చేయడమే కాకుండా, వారితో నిర్దేశించిన పనులను కూడా సక్రమంగా చేయించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఏ వారానికి ఆ వారం 100% పేమెంట్లు పూర్తయ్యేలా ఏపీవోలు చర్యలు తీసుకోవాలన్నారు. నర్సరీ పనులు అంతరాయం లేకుండా పూర్తి చేయాలన్నారు. వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా నాటిన మొక్కలకు తప్పకుండా నీరు అందించి సంరక్షించాలని ఆదేశించారు. నర్సరీలకు కూడా పేమెంట్స్ నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. స్వచ్ఛభారత్ మిషన్ లో భాగంగా మంజూరు అయినా 317 మరుగుదొడ్లు పూర్తి చేయాలీ & సామూహిక మరుగుదొడ్లు కూడా మార్చి లోపు పూర్తి చేయాలన్నారు. ఉపాధి హామీ పనులకు సంబంధించి యావరేజ్ వేజ్ రేట్, లేబర్ టర్న్ అవుట్ పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. సమావేశంలో డి ఆర్ డి ఓ ఉమాదేవి, ఎంపీఓలు, ఏపీఓలు హాజరయ్యారు.

# ఢిల్లీలో వృద్ధులకు ఉచిత వైద్యం

**– కేజ్రీవాల్ బంపర్ ఆఫర్**



**న్యూఢిల్లీ,జనవరి 28(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ ఈరోజు పార్టీ మేనిఫెస్టోను ఆవిష్కరించారు. వచ్చే నెలలో జరగనున్న ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ సోమ వారం పార్టీ మేనిఫెస్టోను ఆవిష్కరించారు. యువతకు ఉపాధి హామీ, 'మహిళా సమ్మాన్ యోజన', వృద్ధులకు ఉచిత వైద్యంతో సహా పార్టీ కట్టుబాట్లను మేనిఫెస్టో వివరించింది. తమ పార్టీని తిరిగి ఎన్నుకుంటే విద్యార్థులకు ఉచిత బస్సు ప్రయాణాన్ని మరియు మెట్రో ఛార్జీలలో 50 శాతం తగ్గింపును కూడా హామీ ఇస్తుంది. ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి తమకు మళ్లీ అధికారం కట్టబెడితే మహిళలకు నెలవారీ భత్యం ?2,100 అందిస్తానని తన వాగ్దానాన్ని పునరుద్ఘాటించారు. మరో ఆదేశం ఇస్తే వచ్చే ఐదేళ్లలో స్వచ్ఛమైన తాగునీటిని అందించడం, యమునా నదిని శుభ్రప రచడం, రోడ్లను మెరుగుప రచడంపై ఆప్ ప్రభుత్వం దృష్టి సారిస్తుందని ఆయన ఓటర్లకు హామీ ఇచ్చారు. ఉచిత విద్య, వైద్యం, మహిళలకు బస్సు ప్రయాణం, నీరు, విద్యుత్ తో సహా కొనసాగుతున్న ఆరు ఉచితాలు ముందు కూడా కొనసాగుతాయని కేజ్రీవాల్ పేర్కొన్నారు. BJP vs AAP మేనిఫెస్టో చర్చ మరోవైపు ఫిబ్రవరి 5న జరగనున్న ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల కోసం భారతీయ జనతా పార్టీ బీజేపీ తన మేనిఫెస్టో మూడో భాగాన్ని శనివారం విడుదల చేసింది. బిజెపి అధికారంలోకి వస్తే 1,700 అనధికార కాలనీలలో యాజమాన్య హక్కులు కల్పిస్తామని, మూడేళ్లలో యమునా నదిని శుభ్రం చేస్తామని హామీ ఇచ్చింది. ఆయు ష్మాన్ భారత్ పథకం కింద ? 5 లక్షల వరకు ఉచిత వైద్య చికిత్సను కూడా బిజెపి హామీ ఇచ్చింది,

# అచ్చంపేట మార్కెట్ కమిటీ యార్డులో దాడిని తీవ్రంగా ఖండించిన మల్లెపల్లి జగన్

**కల్వకుర్తి, జనవరి 28 (నీలగిరి ఎక్ర్స్ప్రెస్)**



కల్వకుర్తి పట్టణంలో ప్రముఖ న్యాయవాది మరియు నాగర్ కర్నూల్ జిల్లా ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు, ఆమనగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లెపల్లి జగన్ అచ్చంపేట మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ భర్త అత్త టి. మల్లేష్ పై అచ్చంపేట మార్కెట్ యార్డులో జరిగిన దాడిని తీవ్రంగా ఖండించారు. ఆయన మాట్లాడుతూ, బిఆర్ఎస్ కార్యకర్తలు రైతుల ముసుగులో మల్లేష్ పై దాడి చేయడం హేయమైన చర్య అని తెలిపారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి దాడులను ఎవరు ప్రోత్సహించకూడదని, అటువంటి వారిని చట్టపరంగా శిక్షించి భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా జిల్లా పోలీస్ యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని మల్లెపల్లి జగన్ కోరారు. అచ్చంపేట నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ నాయకత్వంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక, ముఖ్య అనుచరులపై ఇటువంటి దాడులకు పాల్పడటం పిరికిపంద చర్య అని మల్లెపల్లి జగన్ తెలిపారు. మల్లేష్ పై దాడి చేసిన వ్యక్తులను తక్షణమే అరెస్టు చేయాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేయవలసి వస్తుందని మల్లెపల్లి జగన్ హెచ్చరించారు.

# కుంభమేళాకు ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు ఏపీఎస్ఆర్టీసీ ప్రకటించింది

**విజయవాడ, జనవరి 28(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
విజయవాడ నుంచి ఈ ప్రత్యేక బస్సులను ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా ప్రజారవాణా అధికారి ఎంవై దానం సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇక ఈ యాత్రలో ప్రయాగరాజ్ తో పాటు వారణాసి,అయోధ్య పుణ్య క్షేత్రాలను దర్శించు కునేలా రానుపోను దాదాపు 3,600 కిలోమీటర్లు, మొత్తం 8 రోజుల యాత్రను ప్లాన్ చేసినట్లు ఆయన తెలిపారు. ఫిబ్రవరి 1 నుంచి 8వ తేదీ వరకు యాత్రను షెడ్యూల్ చేశారు. ఫిబ్రవరి 1న ఉదయం విజయవాడ పీఎన్‌బీఎస్ నుంచి ప్రత్యేక బస్సులు బయల్దేరుతాయి. 2వ తేదీన సాయంత్రం ప్రయాగరాజ్‌కు చేరుకుంటాయి. 3వ తేదీన ప్రయాగరాజ్‌లోనే బస చేయడం జరుగుతుంది. 4న రాత్రి నుంచి అయోధ్యకు ప్రయాణం మొదలవుతుంది. 5న ఉదయం అయోధ్యకు చేరుకుని, బాల రాముడి దర్శనం అనంతరం రాత్రికి కాశీకి ప్రయాణం,6వ తేదీన వారణాసికి చేరుకుని రాత్రికి అక్కడే బస ఉంటుంది. 7న ఉదయం వారణాసి నుంచి బస్సులు బయల్దేరుతాయి. 8న బస్సులు విజయవాడకు చేరుకుంటాయి.




**ఈ యాత్ర ప్రత్యేక బస్సుల్లో ఛార్జీలు ఇలా..**
సూపర్ లగ్జరీ– రూ.8వేలు స్టార్ లైనర్ నాన్ ఏసీ స్లీపర్– రూ.11వేలు, వెన్నెల ఏసీ స్లీపర్– రూ.14,500 ఈ యాత్ర ప్రత్యేక బస్సుల్లో ఛార్జీలు పిల్లలకు, పెద్దలకు ఒకేలా ఉంటాయని ఆర్టీసీ అధికారులు వెల్లడించారు. అలాగే తమకు ఇచ్చేది కేవలం బస్సు ఛార్జీలు మాత్రమేనని తెలిపారు. భోజనం, వసతి, ఇతర ఖర్చులను ప్రయాణికులే భరించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఇక యాత్రకు వెళ్లదలచిన వారు 35, 29 మంది భక్తులు సమూహంగా వస్తే ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేస్తామన్నారు. అలాగే ముందస్తు రిజర్వేషన్ కోసం ఆన్‌లైన్, ఆర్టీసీ టికెట్ బుకింగ్ ఏజెంట్లు, సమీప బస్ స్టేషన్లలో సంప్రదించాలని సూచించారు. మరిన్ని వివరాలకు 8074298487, 0866 2523926, 0866 2523928 నంబర్లకు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని తెలిపారు. కాగా, ఇప్పటికే రాజమహేంద్రవరం, కొవ్వూరు నుంచి బస్సులు ఏర్పాటు చేసినట్లు అధికారులు చెప్పారు. వాటిల్లో రిజర్వేషన్లు కూడా పూర్తయినట్లు పేర్కొన్నారు. ఇవి కూడా ఫిబ్రవరి 1వ తేదీ నుంచే బయల్దేరుతాయని ఆర్టీసీ అధికారులు వెల్లడించారు.

# ఫార్ములాను అడ్డుకున్న సిఎం రేవంత్

### పోలీసులకు ఫిర్యాదు చేసిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్



**హైదరాబాద్(నీలగిరి ఎక్స్‌ప్రెస్**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బిఆర్ఎస్ నేత ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ ఫోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫార్ములా ఈ కేసు వ్యవహారంలో సీఎంపై కేసు నమోదు చేయాలని నార్సింగి పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఆర్ఎస్‌పి ఫిర్యాదు చేశారు.ఆయన వెంట పలువురు బిఆర్ఎష్ నేతలు ఉన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేను రాజకీయాల్లో రాకముందు ఐపీఎస్ అధికారిగా, క్రైమ్ బ్రాంచ్ డీసీపీగా, అడిషనల్ డీజీపీగా, వార్ క్రైమ్స్ ఇన్వెస్టిగేటింగ్ అధికారిగా ఐక్యరాజ్యసమితిలో పనిచేశా. రేవంత్ రెడ్డి అనాలోచిత నిర్ణయాల వల్ల లేని అవినీతిని పేపర్ మీద పెట్టి అనవసరంగా తెలంగాణకు నష్టం చేస్తున్నాడు అని మండిపడ్డారు. కాగా, ఫార్ములా ఈ రేసు కేసులో మాజీ మంత్రి కెటిఆర్.. చట్ట విరుద్ధంగా, ఆర్బీఐ అనుమతి లేకుండా విదేశీ కంపెనీకి దాదాపు రూ.53 కోట్లు ట్రాన్స్ ఫర్ చేసినట్లు గుర్తించిన ఏసీబీ ఆయనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న సంగతి తెలిసిందే.

# బండిసంజయ్ దిష్టిబొమ్మ దహనం



**రాజన్న సిరిసిల్ల,(నీలగిరి ఎక్స్‌ప్రెస్**
ప్రజా గాయకుడు గద్దర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కు వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు కొనసాగుతున్నాయి. తాజాగా రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం మండపల్లిలో మాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సంజయ్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. తన ఆట, పాటలతో ప్రపంచ ప్రఖ్యాతి పొందిన గద్దర్‌పై సంజయ్ నోరు పారేసుకోవడం సరైంది కాదన్నారు. బండి సంజయ్ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోకుంటే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. కాగా, 'నమ్మిన సిద్ధాంతం కోసం ప్రజాస్వామ్యబద్ధంగా బీజేపీ కార్యకర్తలు ఆందోళన చేస్తే.. నక్సలైట్లతో కలిసి ఎంతో మందిని గద్దర్ హత్య చేయించారు. అలాంటి వ్యక్తికి పద్మ అవార్డు ఎందుకు ఇవ్వాలి' అని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తీవ్ర వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే.

# ఆరాంఘర్ ఫ్లై ఓవర్‌పై ప్రమాదం

### -డివైడర్‌ను ఢీకొన్న టూ వీలర్
### -ప్రమాదంలో ముగ్గురు యువకుల దుర్మరణం

**హైదరాబాద్,(నీలగిరి ఎక్స్‌ప్రెస్**
హైదరాబాద్ నగరంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. రాజేంద్రనగర్ మండలం శివరాంపల్లి క్రాస్ రోడ్ సమీపంలో ఆరాంఘర్ ఫ్లై ఓవర్ పై ఓ బైక్ డివైడర్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. తీవ్రంగా గాయపడిన




మరొకరిని సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరొకరు మృతి చెందడంతో... ఈ ఘటనలో మృతుల సంఖ్య మూడుకు చేరింది. సోమవారం అర్ధరాత్రి రాత్రి ఒంటి గంట సమయంలో ప్రమాదం జరిగింది. పోలీసులు మృత దేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా హాస్పిటల్ కు తరలించారు. ముగ్గురు మైనర్ బాలురు బహదూర్‌పురా నుంచి ఆరాంఘర్ వెళ్తుండగా వారు ప్రయాణిస్తున్న స్కూటీ ప్రమాదానికి గురైంది. అతివేగం కారణంగా ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసులు ప్రాథమికంగా భావిస్తున్నారు. ప్రమాదం జరిగిన ఈ ఆరాంఘర్ ఫ్లై ఓవర్ ను సీఎం రేవంత్ రెడ్డి ఈ జనవరి మొదటి వారంలో ప్రారంభించారు.

# ఢిల్లీలో నాలుగంతస్తుల భవనం కూలి నలుగురు మృతి

**న్యూఢిల్లీ(నీలగిరి ఎక్స్‌ప్రెస్**
ఉత్తర ఢిల్లీలోని బురారి ప్రాంతంలో సోమవారం సాయంత్రం నాలుగంతస్తుల భవనం కూలి ఇద్దరు అమ్మాయిలు సహా మొత్తం ముగ్గురు మరణించారని పోలీసులు మంగళవారం తెలిపారు. ఆస్కర్ పబ్లిక్ స్కూల్ సమీపంలో కొత్తగా కడుతున్న భవనం కూలిపోయింది. ఇప్పటి వరకు 12 మందిని కాపాడినట్లు, మూడు శవాలను శిథిలాల నుంచి వెలికి తెచ్చినట్లు పోలీసులు తెలిపారు. చనిపోయిన వారిలో సాధన(17), రాధిక(7), మరో వ్యక్తిని ఇంకా గుర్తించాల్సి ఉందని పోలీసులు వివరించారు. ఇప్పటికీ రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతున్నట్లు సమాచారం. 'మేము దర్యాప్తును ప్రారంభించాము. అనేక టీమ్‌లను రూపొందించాము. బిల్డింగ్ ఓనర్‌పై చట్టపరమైన చర్యలు తీసుకుంటాము' అని ఓ పోలీస్ అధికారి తెలిపారు.

# రోడ్డు ప్రమాదాలపై విద్యార్థుల అవగాహన కార్యక్రమాలు




**కల్వకుర్తి, జనవరి 28 (నీలగిరి ఎక్స్ప్రెస్):**
కల్వకుర్తి పట్టణంలో మినిస్ట్రీ ఆఫ్ యూత్ అఫైర్స్ అండ్ స్పోర్ట్స్ ఆధ్వర్యంలో ఈ రోజు విద్యార్థులు ప్రయాణికులకు రోడ్డు ప్రమాదాలు ఎలా నివారించాలో అవగాహన కల్పించారు. మహబూబ్నగర్ చౌరస్తాలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో, విద్యార్థులు వాహనదారులకు హెల్మెట్ ధరించే ప్రాముఖ్యతను, హెల్మెట్ లేకపోవడం వలన జరిగే ప్రమాదాల గురించి వివరించారు.
విద్యార్థులు వాహనదారులకు, ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించడం, పోలీస్ సూచనలు పాటించడం, మరియు ఓవర్ స్పీడ్ గా వెహికల్ నడపకూడదని వివరిస్తూ సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల మరియు కాలేజీ విద్యార్థులు పాల్గొన్నారు. ఇలాంటి అవగాహన కార్యక్రమాలు మరిన్ని జరగాలని, ప్రజలు అందుకు సహకరించాలని విద్యార్థులు కోరారు.

## తెలంగాణ రాష్ట్ర మార్క్ ఫెడ్ చైర్మన్ గంగారెడ్డిని సన్మానించిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గంప శ్రీనివాస్ గుప్తా



**కద్తాల్, జనవరి 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
తెలంగాణ రాష్ట్ర మార్క్ ఫెడ్ చైర్మన్ గంగారెడ్డిని కద్తాల్ మండలానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గంప శ్రీనివాస్ గుప్తా మర్యాదపూర్వకంగా మంగళవారం కలుసుకున్నారు. అనంతరం ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ, "రైతులకు సకాలంలో ఎరువులు, విత్తనాలను అందించేందుకు ముందస్తుగా అన్ని రకాల చర్యలు తీసుకోవాలి. రైతులు మధ్య దళారులను, ఆసాములను ఆశ్రయించి మోసపోకుండా కట్టడి చేయాలి. బ్లాక్ మార్కెట్లో ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకోవాలి" అని సూచించారు. ఫర్టిలైజర్ దుకాణదారులు ఎమ్మార్పీ ధరలకే ఎరువులు, విత్తనాలను విక్రయించే విధంగా అధికారులను ఆదేశించాలని కోరారు. గంగారెడ్డిని సన్మానించిన వారిలో మాజీ ఎంపిటిసి రమేష్, బిఆర్ఎస్ నాయకులు రాములు గౌడ్, సాయిలు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ మొక్కలు మా అమ్మలకే అంకితం

### - హరిత మిత్ర అవార్డు గ్రహీత.....దైద వెంకన్న...
### -ప్రిన్సిపల్ అశోక్ కుమార్.



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో జనవరి 28**
మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ప్రజా హృదయం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం పాత కలెక్టర్ ఆఫీస్ లో ఉన్న గురుకులం కాలేజీలో పేర్వల్ పార్టీ సందర్భముగా వారి అమ్మల పేరుతో 300 పువ్వులా మొక్కలు షో మొక్కలు నాటారు.ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు అమ్మ హరిత దీక్షలో భాగంగా అమ్మ పేరుతో ఒక లక్ష మొక్కలు నాటాలని సంకల్పంతో 300 మొక్కలు నాటమని తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మొక్కల సంరక్షకులు దైద వెంకన్న లు మాట్లాడుతూ మేము ఈ రోజు మా అమ్మల పేరుతో మొక్కలు నాటి ఈ మొక్కలను మా అమ్మ లకే అంకితం ఇస్తున్నాము. ఈ మొక్కలను మేము కంటికి రెప్పలగా కపడుకుంటామని అన్నారు.ఇంత అందంగా జీవిస్తున్నము అంటే కారణం అమ్మ. నరేంద్ర మోడి గొప్ప మనసుతో ఆలోచించి అమ్మ పేరుతో మొక్కలు నాటి అంతరించి పోతున్న జీవవైవిధ్యాన్ని రక్షించాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందని అన్నారు. అమ్మను ఎవ్వరైనా చిన్న చూపు చూడరు కాబట్టి అమ్మ పేరుతో మొక్క నాటితే అమొక్కను తప్పకుండా కపడుకుంటారు కాబట్టి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారాని అన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు.విద్యార్దులు పాల్గొన్నారు.

# డాక్టర్ పగిడాల జలంధర్ రెడ్డి కి ఘన సన్మానం



**ఆలేరు ఆర్సీ, జనవరి 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్**
యాదాద్రి భువనగిరి జిల్లా, భువనగిరి పట్టణంలోని విజ్ఞాన్ పాఠశాల ఆవరణంలో ఏర్పాటు చేసిన జిల్లా మరియు వివిధ మండలాల పాఠశాలల కరస్పాండెంట్లు కలిసి ఇటీవల బడ్జెట్ స్కూల్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన డాక్టర్ పగిడాల జలంధర్ రెడ్డికి పూలమాలవేసి శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ బడ్జెట్ పాఠశాలల యొక్క సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా డాక్టర్ జలంధర్ రెడ్డి మాట్లాడుతూ నాపై నమ్మకంతో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు రాష్ట్ర కమిటీకి జిల్లా బడ్జెట్ స్కూల్ యాజమాన్యనికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మిరియాల దుర్గ ప్రసాద్, ప్రభాకర్ రెడ్డి, యాదయ్య, శ్రీరామ్, చెంద్రశేఖర్, బాల్ రెడ్డి, మైపాల్ రెడ్డి, పడాల వెంకటేశం, మజీద్ బాబా, జానీ తదితరులు పాల్గొన్నారు.



# స్టార్ హీరోతో పూజాహెగ్డె లిప్‌లాక్

స్టార్ హీరోయిన్ పూజా హెగ్డేకు ప్రస్తుతం బ్యాడ్ లక్ నడుస్తుంది. ఈ అమ్మడు చేసిన సినిమాలని వరుసగా డిజాస్టర్ గా నిలిచాయి. సినిమాలు ఫ్లాప్ అయ్యాయి కానీ పూజా క్రేజ్ మాత్రం అక్కడా తగ్గలేదు. తెలుగులో తక్కువ సమయంలోనే తోపు హీరోయిన్ గా మారింది ఈ పొడుగుకాళ్ల సుందరి. నాగ చైతన్య ఒక లైలా కోసం సినిమాతో మొదలు పెట్టి చివరిగా వచ్చిన రాదే శ్యామ్ సినిమా వరకు ఈ అమ్మడు తన నటనతో అందంతో కవ్వించింది. కాగా ఈ అమ్మడు తెలుగు, తమిళ్, హిందీ భాషల్లో సినిమాలు చేసి మెప్పించింది. అయితే గతకొంతకాలంగా ఈ అమ్మడికి కాలం కలిసి రావడం లేదు. చేసిన సినిమాలన్నీ దారుణంగా నిరాశపరిచాయి. ఒక్క భాషలో కాదు ఆమె నటించిన అన్ని బాషల సినిమాలు డిజాస్టర్ అయ్యాయి. దాంతో ఈ అమ్మడికి అవకాశాలు తగ్గాయి. ఇప్పుడు యంగ్ బ్యూటీస్ క్రేజీ ఆఫర్స్ అందుకుంటున్నారు. దాంతో ఇప్పుడు పూజా కూడా స్పీడ్ పెంచాలని నిర్ణయించుకుంది. ఇప్పటికే తమిళ్ లో ఓ సినిమా హిందీలో ఓ సినిమాను లైనప్ చేసింది. అంతేకాదు ఈసారి డోస్ పెంచి తన అందంతో ప్రేక్షకులను కట్టిపడేయడానికి రెడీ అవుతుంది. ఇప్పటికే ఈ అమ్మడు తన గ్లామర్ తో కురాళ్లకు నిద్రపట్టకుండా చేస్తుంది. కాగా ఇప్పుడు ఓ రొమాంటిక్ సినిమాలో రెచ్చిపోయిందని తెలుస్తుంది. పూజగా తమిళ్ లో దళపతి విజయ్ సరసన ఓ సినిమా చేస్తుంది. అలాగే హిందీలో షాహిద్ కపూర్ తో కలిసి ఓ సినిమా చేస్తుంది. దేవా అనే టైటిల్ తో వస్తున్న ఈ సినిమా త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది. కాగా ఈ సినిమాలో పూజా రొమాంటిక్స్ సీన్స్ లో రెచ్చిపోయి నటించిందని తెలుస్తుంది. ఈ సినిమాకు సెన్సార్ బోర్డు సర్టిఫికేట్ ఇచ్చింది. సినిమాలో రొమాంటిక్ సీన్స్, బోల్డ్ డైలాగ్స్, అసభ్యకరమైన సన్నివేశాలు ఉండటం పై సెన్సార్ బోర్డు అభ్యంతరం వ్యక్తం చేసిందని తెలుస్తుంది. ఇక ఈ సినిమాలో లిప్ లాక్స్ కు కొదవే లేదు అని తెలుస్తుంది. సినిమాలో మొత్తంగా ఆరు లిప్ లాక్స్ ఉంటాయని తెలుస్తుంది. అంతే కాదు షాహిద్ కపూర్–పూజాహెగ్డే మధ్య ఈ లిప్ లాక్ సీన్ ఓ రేంజ్ లో ఉండటంతో ఆ సీన్ ను సెన్సార్ బోర్డు తొలగించాలని సూచిందని తెలుస్తుంది. మొత్తానికి పూజా రొమాంటిక్ సీన్స్ లో రెచ్చిపోయి నటించిందట. మరి ఈ సినిమా పూజకు ఎలాంటి హిట్ ఇస్తుందో చూడాలి.



# విప్లవం ఎవరి కోసం వేచి ఉండదు..


## – క్యూరియాసిటీ పెంచుతోన్న శివకార్తికేయన్ ఎస్‌కే 25 లుక్

కోలీవుడ్ యాక్టర్ శివకార్తికేయన్ బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టాడని తెలిసిందే. వీటిలో ఒకటి సుధా కొంగర డైరెక్షన్‌లో రాబోతున్న ఎస్‌కే 25 (SK-25). పీరియాడిక్ ఫిల్మ్‌గా రాబోతున్న ఈ సినిమాకు సంబంధించిన ఆసక్తికర వార్త ఫ్రీ లుక్ రూపంలో బయటకు వచ్చింది.విప్లవం ఎవరి కోసం వేచి ఉండదు.. విప్లవానికి రేపు నాంది పలుకబోతున్నాం.. అంటూ శివకార్తికేయన్ సీసాకు మంటలంటిస్తున్న ఫ్రీ లుక్ ఒకటి విడుదల చేశారు. ఈ మూవీ అనౌన్స్‌మెంట్ టీజర్ రేపు సాయంత్రం 4 గంటలకు ఉండబోతున్నట్టు ప్రకటించారు. శివకార్తికేయన్ ఏదో సరికొత్త పాయింట్‌ను తీసుకురాబోతున్నాడని ఈ లుక్‌తో అర్థమవుతోంది. ఈ చిత్రంలో శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తుండగా.. జయం రవి, అథర్వ మురళి ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. జీవీ ప్రకాశ్ కుమార్ మ్యూజిక్ అందిస్తున్నాడు. ఇప్పటికే శివకార్తికేయన్ ఎస్‌కే25 గురించి మాట్లాడుతూ.. ప్రోమో షూట్ పూర్తయిందని చెప్పాడు. జయం రవి సార్ విలన్‌గా నటించడం సంతోషంగా ఉంది. ఇది చాలా పవర్ ఫుల్ రోల్. నేను కాలేజీ రోజుల్లో జయం రవి సార్ సినిమాలు చాలా చూశా. ఆయన సీనియర్. మేమిద్దరం ఫైట్ చేయబోతున్నామంటే ఎక్జయిటింగ్‌గా ఉందన్నాడు.

# అఖండ-2 నుంచి ప్రగ్యా జైస్వాల్ అవుట్

ఇక మ్యాటర్ ఏంటంటే.. ఈ సినిమా నుంచి ప్రగ్యా జైస్వాల్ తప్పుకుంది. ఆమె స్థానంలోకి సంయుక్త మీనన్ వచ్చింది. ఈ మధ్యే బాలయ్యతో కలిసి ఓ గోల్డ్ యాడ్ చేసింది సంయుక్త. అలాగే ఆయనతో కలిసి ఓ షాపింగ్ మాల్ ఓపెనింగ్‌కు కూడా వచ్చింది. బహుశా ఆ పరిచయంతోనే అఖండ 2 హీరోయిన్ రేసులో సంయుక్త ముందుంది. అయితే సంయుక్త రావడం వరకు ఓకే కానీ బాలయ్యతో ఇప్పటికే రెండు సినిమాలు చేసిన ప్రగ్యా జైస్వాల్ ఈ సినిమా నుంచి తప్పుకోవడమే అందరికీ ఆశ్చర్యం కలిగిస్తుంది. ఇప్పటికే అఖండతో పాటు మొన్నొచ్చిన డాకు మహారాజ్‌లోనూ ప్రగ్యా నటించింది. బాలయ్యతో ఈమెది బ్లాక్‌బస్టర్ జోడీ కూడా. ఇంత రిలేషన్ ఉన్నా ఎందుకు సినిమా నుంచి తప్పుకుంది అనేది అర్థం కాని విషయం చాలా మందికి. అసలు ఈమె తప్పుకుందా లేదంటే తప్పించారా అనే అనుమానాలు కూడా ఉన్నాయి. అయితే తనకు తానుగా అఖండ 2 నుంచి ప్రగ్య బయటికి వచ్చిందని తెలుస్తుంది.






# క్రేజీ టాక్‌లో నిజమెంత..?

తారక్, హృతిక్ రోషన్ వార్ 2లో మహేశ్ బాబు..

గ్లోబల్ స్టార్ జూనియర్ ఎన్టీఆర్ బాలీవుడ్ స్టార్ యాక్టర్ హృతిక్ రోషన్ కాంబోలో వస్తోన్న ప్రాజెక్ట్ వార్ 2. అయాన్ ముఖర్జీ డైరెక్షన్‌లో స్పై జోనర్‌లో తెరకెక్కుతున్న ఈ మూవీలో బాలీవుడ్ భామ కియారా అద్వానీ ఫీమేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. షూటింగ్ దశలో ఉన్న ఈ మూవీ గురించి ఆసక్తికర వార్త రౌండప్ చేస్తోంది. మూవీ లవర్స్, అభిమానులకు థ్రిల్లింగ్ ట్విస్ట్ ఇచ్చేలా టాలీవుడ్ స్టార్ యాక్టర్ మహేశ్ బాబు కూడా ఈ సినిమాలో భాగం కాబోతున్నాడన్న వార్త ఒకటి నెట్టింట వైరల్ అవుతోంది. అయితే ఇందులో మహేశ్ బాబు నటించడం లేదని, వార్ 2 తెలుగు వెర్షన్‌కు వాయిస్ అందించబోతున్నాడని బీటౌన్ సర్కిల్ టాక్. అంతేకాదు హిందీ వెర్షన్‌కు రణ్‌బీర్ కపూర్ వాయిస్ అందించబోతున్నాడట. దీనిపై అధికారిక ప్రకటన రావడమే తరువాయి అని తెలుస్తోంది. ఒకవేళ ఇదే నిజమైతే వార్ 2 జూనియర్ ఎన్టీఆర్–మహేశ్ బాబు కాంబోలో రాబోతున్న రెండో సినిమా కానుంది. మహేశ్ బాబు ఇప్పటికే తారక్ నటించిన బాద్ షా సినిమాకు వాయిస్ ఓవర్ అందించాడని తెలిసిందే. ఇప్పటికే మేకర్స్ షేర్ చేసిన వార్ 2 గ్లింప్స్ నెట్టింట వైరల్ అవుతూ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతోంది. ఈ మూవీని 2025 ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల చేయనున్నారు. వార్ 2 లో ఏక్తా టైగర్, టైగర్ జిందా హై, వార్, పఠాన్, టైగర్ 3 సినిమాల తర్వాత వస్తున్న ఆరో సినిమా కావడంతో అంచనాలు భారీగానే ఉన్నాయి.



# తొలిసారి సీనియర్ హీరో తో మాళవిక రోమాన్స్ కు రెడీ

సోషల్ మీడియాలో ఎప్పటికపుడు కొత్త కొత్తగా ట్రెండీ లుక్‌లో మెరిసిపోతూ అభిమానులు, ఫాలోవర్లకు నిద్రపట్టకుండా చేస్తుంది మలబారు సోయగం మాళవిక మోహనన్. ఈ బ్యూటీ ప్రస్తుతం గ్లోబల్ స్టార్ యాక్టర్ ప్రభాస్‌తో కలిసి రాజాసాబ్ సినిమాలో నటిస్తుందని తెలిసిందే. తొలిసారి తెలుగులో నటిస్తున్న సినిమా కావడంతో అంచనాలు భారీగానే నెలకొన్నాయి. తాజాగా ఈ భామకు సంబంధించిన ఆసక్తికర వార్త ఒకటి నెట్టింటిని షేక్ చేస్తోంది. ఈ బ్యూటీ కెరీర్‌లో తొలిసారి ఓ సీనియర్ హీరోతో రొమాన్స్ చేసేందుకు రెడీ అయింది. మాళవిక మోహనన్ మాలీవుడ్ స్టార్ యాక్టర్ మోహన్‌లాల్ హృదయపూర్వంలో హీరోయిన్‌గా ఫైనల్ అయిందని ఇండస్ట్రీ సర్కిల్ సమాచారం. మాళవిక మోహనన్ ఓ సీనియర్ హీరోతో రొమాన్స్ చేయడం ఇదే తొలిసారి కావడంతో సినిమాపై అంచనాలు భారీగానే ఉన్నాయి. ఫ్యామిలీ డ్రామా నేపథ్యంలో వస్తోన్న ఈ చిత్రాన్ని సత్యన్ అంథిక్కడ్ డైరెక్ట్ చేస్తున్నాడు. ఈ మూవీలో సంగీత, సిద్దిఖీ, సంగీత్ ప్రతాప్, నిషాన్, లలు అలెక్స్, జనార్ధనన్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రం ఫిబ్రవరి 10 నుంచి సెట్స్‌పైకి వెళ్లనుంది.